జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :254 పేజీలు 8 వెల : 5 మంగళవారం 03 జూన్ 2025









# మెగా డీఎస్సీ నిలుపుదలకు 'నో' చెప్పిన హైకోర్టు

అమరావతి: ఏపీ మెగా డీఎస్సీ–2025 నోటిఫికేషన్ ఆధారంగా ఈనెల 6 నుంచి నిర్వహించనున్న రాత పరీక్షలను నిలిపివేయడానికి (స్టే) హైకోర్టు నిరాకరించింది. పరీక్షలపై స్టే విధించాలని కోరుతూ దాఖలైన అనుబంధ పిటిషన్లను కొట్టేసింది. డీఎస్సీ పరీక్షల నిర్వహణను నిలిపివేయడానికి సహేతుకమైన కారణాలు కనిపించడం లేదని పేర్కొంది. విస్తృత ప్రజాప్రయోజనాలు, డీఎస్సీ పరీక్షలను నిర్వహించే ప్రక్రియ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో స్టే ఇవ్వలేమంది. హాల్ టికెట్లు జారీచేయడం, పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తచేశారని గుర్తుచేసింది. ఉద్యోగాల భర్తీ విషయంలో విధానపరమైన నిర్ణయం తీసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంటుందని స్పష్టంచేసింది. అత్యవసరంగా (హౌజ్‌మోషన్లో) దాఖలైన వ్యాజ్యాలపై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కుంచం మహేశ్వరరావు సోమవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. 2011లో ప్రభుత్వం జారీచేసిన జీవో–51 ప్రకారం.. విద్యా సంవత్సరానికి రెండుసార్లు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహించాల్సి ఉందని, అందుకు భిన్నంగా ఒక్కసారి మాత్రమే టెట్ నిర్వహించి.. డీఎస్సీ–2025 నోటిఫికేషన్ జారీచేయడం చట్ట విరుద్ధమంటూ చిత్తూరు జిల్లాకు చెందిన పి.ప్రభాకర్, మరికొందరు హైకోర్టులో వ్యాజ్యం వేశారు.

2024 ఫిబ్రవరి 12న జారీచేసిన ఏపీ డీఎస్సీ–2024కి తాము వయసు పరంగా అర్హులమని, దానిని రద్దు చేసి ఈ ఏడాది ఏప్రిల్ 20న జారీచేసిన నోటిఫికేషన్ ప్రకారం అనర్హులమయ్యామని పేర్కొంటూ కొందరు హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. డీఎస్సీ–2024కు వయసు పరంగా అర్హులై.. అప్పట్లో దరఖాస్తు చేసుకున్న వారందరిని ప్రస్తుత డీఎస్సీకి అర్హులుగా ప్రకటించాలని కోరారు. సీబీఎస్ఈ(పదో తరగతి)లో మొదటి భాషగా ఆంగ్ల, రెండో భాషగా తెలుగును చదివామని, డీఎస్సీ–2025 నోటిఫికేషన్ ప్రకారం వివిధ పోస్టుల భర్తీకి మొదటి భాషగా తెలుగు చదివి ఉండాలనే కారణంతో తమ దరఖాస్తులను తిరస్కరించారంటూ ఎమ్మిగనూరుకు చెందిన వెలికంటి సాంబశివ వ్యాజ్యం వేశారు. మరికొందరు వ్యాజ్యం దాఖలు చేస్తూ బీఈడీ చివరి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న వారిని డీఎస్సీ నుంచి మినహాయించడం చట్ట విరుద్ధమన్నారు. మెగా డీఎస్సీ పరీక్షల నిర్వహణకు కేవలం 45 రోజుల షెడ్యూల్ ప్రకటించడం సహేతుకం కాదన్నారు.

**ఏడాదికి రెండుసార్లు టెట్ అవసరం లేదు: ఎస్‌జీపీ ప్రణతి**

పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి, డైరెక్టర్ తరఫున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) ఎస్.ప్రణతి వాదనలు వినిపించారు. వయో పరిమితిని పెంచాలని కోరుతున్న పిటిషనర్లకు 2024 డీఎస్సీ నాటికే అర్హత లేదన్నారు. ప్రస్తుత డీఎస్సీలో గరిష్ఠ వయోపరిమితి దాటిన వారు ఆటోమేటిక్‌గా అనర్హులవుతారన్నారు. నిర్దిష్ట పోస్టుల విషయంలో తప్ప.. మిగిలిన పోస్టులకు సీబీఎస్ఈలో మొదటి భాషగా ఆంగ్లం చదివినవారూ అర్హులేనన్నారు. ఇప్పటికే హాల్ టికెట్లు జారీచేశామని అందువల్ల అనుబంధ పిటిషన్లను కొట్టేయాలని కోరారు.

**90 రోజులివ్వాలని కోరే హక్కు లేదు: న్యాయమూర్తి**

ఎస్‌జీపీ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి.. ఏడాదికి టెట్ ఒక్కసారి నిర్వహిస్తే చాలంటూ ప్రభుత్వం జీవో జారీచేసిందని గుర్తుచేశారు. పరీక్షలకు సిద్ధపడేందుకు 90 రోజుల సమయం ఇవ్వాలని కోరే హక్కు పిటిషనర్లకు లేదన్నారు. బీఈడీ చివరి సంవత్సరం చదివే వారికి డీఎస్సీలో అవకాశం కల్పించాలంటూ పిటిషనర్లు కోరడానికి వీల్లేదన్నారు. అనుబంధ పిటిషన్లను కొట్టేశారు.



# భూకేటాయింపులపై ఆరోపణలు రుజువు చేయండి

అమరావతి,:వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మంత్రి లోకేశ్ ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ జగన్ చేసిన ఆరోపణలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బురద జల్లి ప్యాలస్‌లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండంటూ సవాల్ చేశారు. ఈ మేరకు నారా లోకేష్ ఎక్స్‌లో సవాల్ విసిరారు. వైఎస్ జగన్ గారికి ఓపెన్ ఛాలెంజ్.. మీరు చేసిన ఆరోపణలు నిరూపిస్తే నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తాను. మీరు చేసిన ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పండి చాలు. ఆరోపణలు చేయడం, పారిపోవడం జగన్ రెడ్డి గారికి కొత్తేమీ కాదు. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ మీరు తీవ్ర ఆరోపణ చేశారు. నేను స్పష్టంగా మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోని ఐటి పార్క్ హిల్ – 3 లో ఎకరం కోటి రూపాయలు చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించాం. కాపులుప్పాడలో ఎకరం యాభై లక్షల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించాం. బురదజల్లి ప్యాలస్ లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండి. ఛాలెంజ్‌కు సిద్ధమా జగన్ రెడ్డి గారు.

# కొల్లేరు సమస్యకు మానవీయ పరిష్కారం



అమరావతి కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల మేర జిరాయితీ, డీ పట్టా భూములు కలిగి ఉన్న రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సాధికార కమిటీ, సుప్రీంకోర్టు ముందుంచి ఒప్పించాలని సూచించారు. సరస్సును పరిరక్షించుకోవటమే కాకుండా ఈ ప్రాంత ప్రజల సమస్యలనూ మానవీయ కోణంలో పరిష్కరించాల్సిన అవసరముందని అన్నారు. అక్కడి పక్షులు, పర్యావరణంతో పాటు ప్రజలకు న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలని నిర్దేశించారు. కొల్లేరు కాంటూరు సమస్యపై సోమవారం ఆయన సచివాలయంలో అధికారులు, కొల్లేరు ప్రాంత ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ అంశాలు, కాంటూరు సమస్యపై చర్చించి పలు సూచనలు చేశారు.

**నాటి ప్రభుత్వం అభిప్రాయాన్ని చెప్పలేదు**

'కొల్లేరు పరిధిలో 3 లక్షలమంది ప్రజలు ఉన్నారు. కాంటూరు పరిధి విషయంలో చాలాకాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వాటి పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య తెదేపా ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసింది. 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులు నిర్ధారించాలంటూ జాతీయ వన్యప్రాణి సంరక్షణ బోర్డు (ఎన్‌బీడబ్ల్యూఎల్) 2018లో ఆదేశాలిచ్చింది. ఈ మేరకు కేంద్ర సాధికార కమిటీకి సిఫారసు చేసింది. దీనిపై కొంతమంది అభ్యంతరాలు చెప్పటంతో.. అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని అడిగింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా దీని పరిష్కారానికి ఏ ప్రయత్నమూ చేయలేదు' అని సీఎం చెప్పారు. ఈ నేపథ్యంలో పరిష్కారం కోసం ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు. 'కొల్లేరు కాలుష్యమయం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అందులోకి వెళ్తున్న మురుగునీటిని శుద్ధి చేయాలి. పూడికలు తొలగించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకెళ్లే ఉప్పుటేరు ఆక్రమణలు తొలగించాలి. అందులో పూడిక తీయాలి. అవుట్‌లెట్లను పూర్తిగా క్లియర్ చేయాలి. ఇవి చేపట్టేందుకు అంచనాలు రూపొందించి వెంటనే పనులు ప్రారంభించాలి' అని చంద్రబాబు సూచించారు.

**పచ్చదనం పెరిగేలా కార్యాచరణ..**

రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇందులో కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. విద్యాసంస్థలు, వైద్యశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్‌స్టేషన్లతో పాటు రహదారులకు ఇరువైపులా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. అధికారులతో సమీక్ష సందర్భంగా ఆయన పలు ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలో గతేడాది 29 శాతం మేర గ్రీన్‌కవర్ ఉండేది. ఈ ఏడాది అది 30.5 శాతానికి పెరిగింది. ఉద్యానవనాలు, అటవీ ప్రాంతం సహా 2033 నాటికి 37 శాతానికి, 2047 నాటికి 50 శాతానికి గ్రీన్‌కవర్ పెరిగేలా కార్యాచరణ అమలు చేయాలి. ఏటా కనీసం 1.5 శాతం మేర పెరుగుదల ఉండాలి. సీఆర్డీయే పరిధిలో అటవీ ప్రాంతంలో కలిపి ఎంత విస్తీర్ణంలో గ్రీన్ కవర్ ఉందో శాటిలైట్ల సాయంతో స్పష్టమైన సమాచారం సేకరించాలి. ప్రతి మొక్కనూ ట్యాగ్ చేయాలి. మొక్కలు నాటి వదిలేయటం కాకుండా వాటిని పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలోని రక్షిత అటవీ ప్రాంతాల్లో పచ్చదనం పెంచేందుకు కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ఏవైనా సంస్థలు ముందుకొస్తే వారికి అవకాశం కల్పించే విధానం తీసుకురావాలి. అమరావతి పరిధిలోని రక్షిత అటవీ ప్రాంతాల్లో మియావాకీ తరహాలో పచ్చదనం పెంచాలి. 3 ఏళ్లలో ఫలితాలు కనిపించేలా చూడాలి.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా హరీష్ రావుకు పిసిసి చీఫ్ సవాల్



**హైదరాబాద్,మనసాక్షి:** బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై చర్చకు రావాలని మాజీ మంత్రి హరీష్ రావును టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని హరీష్ రావును ఉద్దేశించి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించలేదు అనే మాట నిజమా అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు విలువ తగ్గించిన విధానాన్ని కంచె చేను మేసినట్లుగా ఉందని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. అలాగే, హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ భేటీ– అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేస్తూ, ఈ సమావేశంపై మా వద్ద స్పష్టమైన సమాచారం ఉందని పేర్కొన్నారు.

# వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

న్యూఢిల్లీ: అంతర్జాతీయ వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగుతున్న అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం 81వ వార్షిక సాధారణ సమావేశంలో ప్రధానమంత్రి సోమవారంనాడు పాల్గొన్నారు. విమానయాన రంగం, టాలెంట్ ఫర్

టెక్నాలజీ అండ్ ఇన్నొవేటర్స్, ఓపెన్ అండ్ సపోర్టివ్ పాలసీకి ఇండియా మార్కెట్‌లో అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విమానయాన రంగంతో పాటు- అంతర్జాతీయ సహకారం, వాతావరణ కట్టుబాట్లు-, సమానమైన వృద్ధి ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే వేదికగా ఈ సదస్సు ముందుకు సాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు





పెట్టు-బడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 42 ఏళ్ల తర్వాత దేశంలో జరుగుతున్న గ్లోబల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2030 నాటికి నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ సెగ్మెంట్ పరిమాణాన్ని 4 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా పెట్టు-కున్నట్లు- తెలిపారు. ప్రపంచ వాయు రవాణా పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ రంగంలో భారీ పెట్టు-బడులకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ పౌర విమానయాన మార్కెట్ భారత్‌దే. భారత్‌ను ప్రపంచం కేవలం విమానయాన మార్కెట్‌గా మాత్రమే కాకుండా వాల్యూ చైన్ లీడర్‌గా చూడాలని కోరుకుంటున్నాం. మా దిశ సరైంది. మా వేగం సరైంది.. అందువల్ల మేం శరవేగంగా ముందుకు దూసుకెళ్లడాన్ని కొనసాగిస్తాంఅన్నారు.

## అభివృద్ధిలో కెసిఆర్..అబద్ధాలో రేవంత్ అగ్రగామి

హైదరాబాద్: అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అగ్రగామి అని మాజీ మంత్రి, భారాసఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు రూ.21కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు- సీఎం చెప్పారని.. దాన్ని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు

ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటు- బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు.



అమరవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్‌లో పేర్లు రాసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికా రులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ చైర్మన్ మిస్ వరల్డ్ ఇంగ్లండ్ కంటెస్టెంట్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షలు నిర్వహిస్తున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెరువు తవ్వారా అని ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా ఎగ్గొట్టారు.. రుణమాఫీ కొంతే చేశారని విమర్శించారు. భాజపాలో భారాస కలుస్తుందని కొందరు మాట్లాడుతున్నారు. భారాస ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు.. ఒంటరిగానే అధికారంలోకి వస్తుంది. కేసీఆర్ మొన్ననే కుండబద్ధలు కొట్టి చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారాసకు 100 సీట్లు ఖాయం. గోదావరి-బనకచర్లపై భాజపా నేతలు ఎందుకు మాట్లాడట్లేదు? అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి గోదావరి-బనకచర్లను అడ్డుకుంటాం. అతి చేస్తున్న అధికారుల పేర్లు రెడ్‌బుక్‌లో రాసుకుని గుణపాఠం చెప్తాం. అందాల పోటీలు నిర్వహించడం చేతగాక రాష్ట్రం పరువు తీశారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణలపై సీసీ ఫుటేజీ బయటపెట్టాలని హరీశ్‌రావు అన్నారు.

## రాహుల్‌పై లేనిపోని విమర్శలు

హైదరాబాద్: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జగ్గారెడ్డి బీజేపీ నేతలపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ముఖ్యంగా రాహుల్ గాంధీపై లేనిపోని విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మీడియాతో మాట్లాడిన ఆయన, దేశ భద్రతపై ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ నిష్క్రియాపరత్వాన్ని పరోక్షంగా ఎండగట్టారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ.. పాకిస్తాన్ మిలిటెంట్లు- దేశంలోకి చొరబడి 26 మందిని కాల్చి చంపారని, కాశ్మీర్‌లోని పార్క్‌లో ఉగ్రవాదులు హింస సృష్టించేసరికి కేంద్ర ఇంటలిజెన్స్ ఏం చేస్తోందని ప్రశ్నించారు. దేశంలో ఇటు-వంటి ఘటనలు జరుగుతుంటే ప్రధాని మోదీ రాహుల్ గాంధీ అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోగా, బీజేపీ నేతలు విమర్శలకు పాల్పడటం దుర్మార్గమని చెప్పారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లాంటి నేతలు రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మీరు నిద్రలో ఉండి విమర్శలు చేస్తే

మేము చూస్తూ ఊరుకోం అంటూ హెచ్చరించారు. తప్పులు మీరు చేస్తే, ప్రతిపక్ష నాయకుడిపై నింద వేయడం సరికాదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో తలెత్తిన ఉద్రిక్తతల సమయంలో దేశ ప్రజలు ప్రధానమంత్రి మోడీ యుద్ధం చేస్తారని భావించారని జగ్గారెడ్డి అన్నారు. కానీ అకస్మాత్తుగా యుద్ధం ఆగిపోయిందని, ఈ ప్రకటనను మోదీ కాకుండా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేయడం విచారకరమని మండిపడ్డారు. దేశప్రజలకి యుద్ధం ఆగిందని మోదీ చెప్పాల్సినప్పుడు ట్రంప్ చెప్పడమేంటో అంటూ ప్రశ్నించారు. ఇదే సందర్భంలో ఇందిరాగాంధీ అధికారంలో ఉన్న సమయంలో అమెరికా జోక్యాన్ని ఎలా తిరస్కరించిందో గుర్తు చేశారు. వాజ్‌పాయి జన్మదినం రోజున ప్రధాని మోదీ పాకిస్తాన్ వెళ్లడం, అక్కడ నవాజ్ షరీఫ్ తల్లి కాళ్లను మొక్కడం వంటి సంఘటనలను జగ్గారెడ్డి గుర్తుచేశారు. ఇలాంటి సమయంలో మేమేంటన్నట్లు రాహుల్ గాంధీపై విమర్శలు చేయడం సరైంది కాదఅని బీజేపీ నేతలను ఉద్దేశించి అన్నారు. బీజేపీ నేతలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై రాహుల్ గాంధీ వేసే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని, లేకపోతే విమర్శలు చేయడం మానుకోవాలి. వాస్తవాలు వెలికి తీయడమే కాంగ్రెస్ బాధ్యత. దాన్ని తప్పుగా చిత్రీకరించబోద్దని ఆయన వ్యాఖ్యానించారు.

## ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం

హైదరాబాద్: తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడం లో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే తెలంగాణ రైజింగ్-2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047



నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా

అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శు భాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా.. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు-చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం అని వివరించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే తమ ప్రభుత్వం లక్ష్యమని వ్యాఖ్యానించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. ఆడబిడ్డలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్‌పై చర్యలు

**హైదరాబాద్:** గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. నోటీసులు కాదు.. దమ్ముంటే సస్పెండ్ చేయండంటూ పార్టీ అధిష్టానానికి ఆయన సవాల్ విసిరారు. పార్టీ అధిష్టానం నోటీసులు జారీ చేస్తుందంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే రాజా సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. పార్టీ హద్దులను అతిక్రమించడంతో ఎమ్మెల్యే రాజాసింగ్‌పై చర్యలు తీసుకునేందుకు అటు- జాతీయ, ఇటు రాష్ట్ర పార్టీ నాయకత్వం సిద్ధమైంది. గత కొద్ది రోజులుగా పార్టీపై ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అసంతృప్తిని వినిపిస్తున్నారు. దీంతో ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనేందుకు జాతీయ నాయకత్వం సిద్ధమైంది. అందులోభాగంగా రాష్ట్ర నాయకత్వానికి కీలక సూచనలు చేసింది. దాంతో రాష్ట్ర క్రమశిక్షణ సంఘం నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఇదే విషయం అటు మీడియాలో ఇటు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ క్రమంలో ఎమ్మెల్యే రాజా సింగ్ సోమవారం కాస్తా ఘాటుగానే ప్రతిస్పందించారు. తనకు నోటీసులు ఇవ్వడమేంటి.. దమ్ముంటే పార్టీ నుంచి సస్పెండ్ చేయడంటూ పార్టీ అధిష్టానానికి సూటిగా సవాల్ విసిరారు.రాష్ట్రంలోని పలువురు సీనియర్లపై ఎమ్మెల్యే రాజాసింగ్ వరుసగా కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. దీంతో ఈ విషయాన్ని కేంద్ర నాయకత్వం దృష్టికి రాష్ట్ర నాయకత్వం తీసుకు వెళ్లింది. దీంతో కేంద్ర నాయకత్వం రాజాసింగ్‌పై దృష్టి సారించింది. అందులోభాగంగా అతడికి నోటీసులు ఇవ్వాలని నిర్ణయించినట్లు- సమాచారం.


## విద్యారంగ పటిష్టత..నీటిమీద రాతలు !

ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వ విద్యారంగం పటిష్టత పేరుతో ఏళ్లుగా కబుర్లు చెప్పి కాలయాపన చేస్తున్నారు. అలాగే ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యులు తీర్చాల్సిందే. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. స్కూళ్లకు సరైన వసతులు ఉండవు. టీచర్ల సంగతి సరేసరి. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. ఏటా కనిపిస్తున్న దృశ్యాలే ఇవి. ఇకపోతే జూన్ మాసం వచ్చిందంటే తల్లిడంద్రలు గుండోల్లో దడ పట్టుకుంటుంది. పిల్లకు స్కూళ్లు తెరిచేనాటికి ఫీజులు, పుస్తకాలు, షూస్ ఇలా రకరకాల ఖర్చులు తడిసిమోపెడు అవుతుంటాయి. ప్రభుత్వ స్కూళ్లలో భరోసా లేకపోవడంతో చాలామంది తల్లిదండ్రులు అప్పుల చేసి పిల్లలను ప్రైవేట్ స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. అందుకే ఏటా పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులకు జూన్ నెల భయం పట్టుకుంటుంది. భరించలేని ఫీజుల భారాలు, పుస్తకాలు, యూనిఫాం ఖర్చులన్నీ ఒకే సారి వస్తాయి. నోట్ల కట్టలను కట్టగట్టి పిల్లలను పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో వారం రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరుస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు వచ్చాయని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లుమీద ఫోన్లు చేస్తున్నారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రయివేటు పాఠశాల అయితే రూ.50వేలు, కార్పొరేట్ పాఠశాల అయతే రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. హైదరాబాద్ లాంటి నగరంలో పిల్లవాడికి కనీసం 2 నుంచి 3 లక్షల వరకు ఖర్చు అవుతోంది. యూనిఫామ్, పుస్తకాలు, తదితరాలు మళ్లీ అదనమని గుర్తించాలి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్య,వైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు స్జబెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని గత ప్రభుత్వం ప్రయత్నించి విఫలమయ్యింది. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా అన్న చర్చ సాగింది. అదీలేదు...ఇదీ లేదన్నట్లుగా రెంటికి చెడ్డ రేవడిలా విద్యారంగం తయారయ్యింది. ముఖ్యంగా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై నియంత్రణ లేకుండా పోయింది. ప్రభుత్వ స్కూళ్లు బలపడితే ప్రైవేట్ దోపిడీ తగ్గుతుందన్న కనీస జ్ఞానం లేకుండా పాలకులు ఉన్నారు. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అన్న మౌళిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? అన్న వారు ఏ పనీ చేయకుండానే పోయారు. నిజానికి ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను, తయారు చేసి టీచర్లను నియమించాల్సి ఉంది.

ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. నిపుణులు మాతృభాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు. బోధన వేరని అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాష లోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాష లోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తు న్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు.

## 2వేల నోట్లు ఉంటే మార్చుకోవచ్చు

ముంబై: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2000 నోట్ల గురించి కీలక ప్రకటన చేసింది. వీటిని మే 19, 2023న ఉపసంహరించాలని నిర్ణయించినప్పటికీ, రెండేళ్ల తర్వాత కూడా ప్రస్తుతం రూ. 6,181 కోట్ల విలువైన నోట్లు ఇంకా ప్రజల వద్ద ఉన్నాయని ఆర్బీఐ డేటా సోమవారం తెలిపింది. ఈ నోట్లు- ఇప్పటికీ చెల్లుబాటు- అవుతాయని, అంటే వాటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చని స్పష్టం చేసింది.




2023లో వీటి రద్దు నిర్ణయం ప్రకటించినప్పుడు మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన రూ. 2000 నోట్లు- చలామణిలో ఉన్నాయి. ఆ తర్వాత 2025 మే 31 నాటికి ఈ మొత్తం గణనీయంగా తగ్గి కేవలం రూ. 6,181 కోట్లకు చేరింది. అంటే, 98.26 శాతం నోట్లు మాత్రమే ఇప్పటికీ బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి చేరాయి. మిగిలిన ఆరు వేల కోట్లు ఇంకా ప్రజల వద్దనే ఉన్నాయి. మిగిలిన రూ. 2000 నోట్లను సాధారణ బ్యాంక్ బ్రాంచ్‌లలో డిపాజిట్ చేయడం లేదా మార్చుకోవడం 2023 అక్టోబర్ 7తో ముగిసింది. దేశంలో గడచిన కొన్ని సంవత్సరాలుగా చలామణిలో ఉన్న రూ.2 వేల నోట్లు-దశలవారీగా మార్కెట్ నుంచి తొలగించబడు తున్నాయి. ఇప్పటికే ఎక్కువ శాతం నోట్లను ప్రజలు బ్యాంకుల ద్వారా తిరిగి ఇచ్చారు. అయితే తాజాగా ఈ పక్రియకు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. ఆర్బీఐ తెలిపిన వివరాల ప్రకారం, ఇప్పటి వరకు తిరిగి వచ్చిన రూ.2 వేల నోట్ల పరిమాణం 98.26 శాతానికి చేరింది. ఈ నోట్లను మార్చుకోవ డానికి ప్రజలు ఎంపిక చేసిన పోస్టాఫీసులు లేదా ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాలను సంప్రదించవచ్చని ఆర్బీఐ వెల్లడించింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలుపరచాలి ... సిపిఐ

## తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించిన నాయకులు.

## ప్రజా హామీలను నెరవేర్చాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత.



**తుగ్గలి:ఉదయం న్యూస్:**

ఎన్నికలలో ప్రజల కోసం ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చాలని సోమవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్మాలను నిర్వహించారు. మండల కేంద్రమైన తుగ్గలి నందు సిపిఎం,సిపిఐ మరియు రైతు సంఘం నాయకుల బెంగళూరు-మంత్రాలయం ప్రధాన రహదారిపై సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని నిరసనను వ్యక్తం చేస్తూ తుగ్గలి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీను నిర్వహించారు.అనంతరం మండల కేంద్రమైన తుగ్గలిలో గల స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట అర్హులైన ప్రజలందరికీ గ్రామాలలో మూడు సెంట్లు,పట్టణాల్లో రెండు సెట్లు స్థలం పేద ప్రజలకు ఇవ్వాలని,ఇంటి నిర్మాణాలకు ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని,సూపర్ సిక్స్ పథకాలు అమలుచేయాలని నిరసనను వ్యక్తం చేశారు.అనంతరం తుగ్గలి తహసిల్దార్ రమాదేవి కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నబి రసూల్,సిపిఐ కార్యదర్శి సుల్తాన్, సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు, రోల్లపాడు వెంకటేష్,సిపిఐ మాబు పీరా, రైతు సంఘం నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచాలి

## బాపట్ల తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ, బికేఎంయు ధర్నా




**బాపట్ల, ఉదయం న్యూస్, జూన్**

02 : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో బాపట్ల తాహసిల్దార్ కార్యాలయం వద్ద అర్హులైన పేదలందరికీ రెండు సెంట్లు ఇళ్ల స్థలం, ఇల్లు నిర్మించుకునే వారికి 5 లక్షలు, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని ధర్నా చేసి అనంతరం మండల అధికారులకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మరియు ఇళ్లస్థలాల అర్జీదారులు సిపిఐ పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముత్తిరెడ్డి శ్రీనివాసరావు, సిపిఐ బాపట్ల పట్టణ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కన్వీనర్ జెల్ది రత్నకుమారి, సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, లబ్ధిదారులు మామిడి బత్తుల కనకదుర్గ,సునీత, మామిడి బత్తుల ప్రసన్న, యక్కటి కృష్ణవేణి,నర్మద,పార్వతీ,ఎల్లమ్మ,అన్నపూర్ణ, తిరుమల అలివేలు, పెదగంటి చిన్న అలివేలు, సతీషు, యేసురత్నం, ఫణి,అంజి తదితర లబ్ధిదారులు చంటి పిల్లలతో పాల్గొన్నారు.

# పాఠశాలలు ప్రారంభించక ముందే విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించాలి.

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి.**

**కడప బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలలో పాఠశాల ప్రారంభించక ముందే విద్యార్థులకు యాజమా న్యాలు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సోమవారం కడప కలెక్టరేట్ గ్రీవెన్స్ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి గారికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలలుగా వేసవి సెలవులుగా ప్రకటించడం జరిగింది. అయితే మళ్లీ జూన్ 12వ తేదీన పాఠశాలల ప్రారంభం జరుగుతున్నాయి. కాగా ఈ రెండు నెలల పాటు విద్యాసంస్థలలో ఉన్నటువంటి తరగతి గదిలలో దుమ్ము, ధూళి మరియు చీడపురుగులు, వర్షానికి విషపురుగులు వంటి ఏర్పడి ఉంటాయి అలాగే గదులలో బెంచీలల్లో మట్టి, బూజులు పట్టడం వంటివి పట్టడం జరుగుతాయి. విద్యా సంస్థలలో సరి అయినటువంటి సదుపాయాలు లేక గతంలోనే విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారు ఇప్పటికైనా విద్యార్థులకు సరిపడ తరగతి గదులు, ఉన్నత విద్యను, పాఠ్యపుస్తకాలను,క్రమశిక్షణ, ప్లేగ్రౌండ్, వాష్రూమ్స్, వంటివి జాగ్రత్తగా తీసుకుని విద్యార్థులు అందరూ కూడా అనారోగ్యానికి గురి కాకుండా జాగ్రత్తలు వహించాలని వారు అన్నారు. అన్ని మౌలిక సదుపాయాలు కల్పించ లేని సమయంలో ఉద్యమించడానికి సిద్ధమవుతామని వారు అన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళ అభివృద్ధి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన డాంఎం పసుపులేటి హరిప్రసాద్.

**ఉదయం న్యూస్ తిరుపతి జిల్లా ప్రతినిధి**



విజయవాడలోని లేపాక్షి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళ అభివృద్ధి చైర్మన్ గా డాంఎం పసుపులేటి హరిప్రసాద్ బాధ్యతలను ఈ నేపథ్యంలో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ను జనసేన తిరుపతి పట్టణ కార్యదర్శి 44 వ వార్డు అధ్యక్షుడు సాయి దేవ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛంతొ అందజేసి హృదయపూర్వకంగా శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వారి స్నేహితులు,జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభీష్టాన్ని గుర్తించి రాష్ట్రాన్ని ఇచ్చింది తెలంగాణ తల్లి సోనియమ్మ,



**ఉదయం న్యూస్ వనపర్తి**

అమరవీరులకు అన్యాయం చేసింది %దీ=ూ% దయ్యాల పార్టీ.తెలంగాణ రాష్ట్రానికి జాతిపిత ఎప్పటికైనా ప్రొఫెసర్ ప్రొఫెసర్ జయశంకర్ సారే...వనపర్తిలో నిర్మించి తలపెట్టిన %×ు% టవర్కు ప్రొఫెసర్ జయశంకర్ పేరును పెట్టనున్నట్లు ప్రకటించిన ఎమ్మెల్యే.రూ. 3.కోట్ల అఫ్డవిట్ చూపిన వ్యక్తి రూ.10 కోట్లకు పరువు నష్టం దావా ఇస్తే.50 కోట్లు చూపిన వ్యక్తి 100 కోట్లకు వేయడం తప్పులేదు.దేవుడులాంటి మా చిన్నారెడ్డి ని అవమానపరిచిన మీకు తగిన బుద్ధి చెప్పడం ఖాయం

వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలువురు తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో సన్మానించి గౌరవించుకున్న ఎమ్మెల్యే.అమరవీరుల స్తూపం ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తుఎగిసిన ఉద్యమంలో అమరులగా నిలిచిన అమరవీరులను, తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు తీవ్ర అన్యాయం చేసింది %దీ=ూ% దయ్యాల పార్టీ నేనని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో నిర్మించ తలపెట్టిన తెలంగాణ అమరవీరుల స్తూపం శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.గత 60 సంవత్సరాలుగా తొలి, మలిదశ ఉద్యమాలలో పాల్గొని ఎంతోమంది తెలంగాణ వాదులు, విద్యార్థులు అమరులయ్యారని, రాష్ట్ర సాధనకై అమరులైన కుటుంబాలను ఉద్యమకారులను నమ్మించి వంచించింది %దీ=ూ% దయ్యాల పార్టీ నేనని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుపార్టీలకతీతంగా తెలంగాణ రాష్ట్ర మొత్తం ఏకమై ఉవ్వెత్తు నిరసనలు చేపడితే (చిన్నమ్మ) సుష్మా స్వరాజు తో పాటు ఎంతోమంది పార్లమెంట్లో నిరంతరాయంగా గళం వినిపించిన విషయాన్ని ఆయన గుర్తుకు చేశారు.ఎట్టకేలకు తెలంగాణ తల్లి సోనియాగాంధీ సాహసోపేతమైన నిర్ణయంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారుతెలంగాణ తల్లి సోనియా గాంధీ నిర్ణయంతోనే రాష్ట్రం సిద్ధించిందని ఢిల్లీ వెళ్లి కాళ్లు మొక్కిన కల్వకుంట్ల కుటుంబం స్వార్థపూరిత రాజకీయ పాలనతో తెలంగాణ రాష్ట్రానికి ప్రజలకు అమరులకు తీరని నష్టం చేసిందని ఆయన విమర్శించారు. తెలంగాణ వాదం ఎంతో బలంగా వినిపించిన 2014 ఎన్నికలలో ఓటమిపాలైన కొందరు నాయకులు మాలాంటి ఎందరో నాయకుల కష్టంపై 2018 ఎన్నికలలో విజయం సాధించి అమరులను, మాలాంటి వారిని మరిచిపోయి ఇష్టానుసారంగా వ్యవహరించి వనపర్తిని ధ్వంసం చేశారని ఆయన అన్నారు. పదేళ్ల పాలనలో తెలంగాణ ఉద్యమకారుల స్థూపం నిర్మించేందుకు స్థలం దొరకలేదా అని ఆయన సూటి ప్రశ్న వేశారు.గజ్జ కట్టి గలమెత్తి గర్జించిన గద్దర్ లాంటి విప్లవ నాయకులను సైతం అవమానపరిచిన వారికి నేడు తగిన శాస్తి జరిగిందని దూషించారు.%దీ=ూ% పాలనలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న స్వర్గీయ గద్దర్ కుటుంబంలో నుంచి ఆయన కుమార్తె వెన్నెల ని తెలంగాణ సాంస్కృతిక సారథి రాష్ట్ర అధ్యక్షురాలుగా నియమించి గౌరవించుకున్నది తెలంగాణ సర్కార్ అని ఆయన పేర్కొన్నారు.నాడు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా ఉండి అప్పటి వనపర్తి ఎమ్మెల్యే అయిన డాక్టర్ చిన్నారెడ్డి ని ఎన్నో రకాలుగా అవమానపరిచిన నాయకులు నేడు తమను అవమాన పరుస్తున్నారని అగౌరవ పరుస్తున్నారని రచ్చ కెక్కి పరువు నష్టం జరిగిందంటూ 10 కోట్లకు కోర్టు నోటీసులు పంపించడం హాస్యాస్పదమన్నారూ.ఎన్నికల సమయంలో రూ 3కోట్ల ఆస్తులు చూపించిన వ్యక్తులు నేడు 10 కోట్లకు పరువు నష్టం వేయడం ఆశ్చర్యకరమన్నారూ.ఎన్నికల సమయంలో 50 కోట్ల రూపాయల ఆస్తులు చూపించిన నేను 100 కోట్ల రూపాయల పరువు నష్టానికి నోటీసులు పంపిస్తానని అన్నారు.నాడు ప్రణాళిక బోర్డ్ వైస్ చైర్మన్ గా ఉన్న రోజున స్థానిక వనపర్తి ఎమ్మెల్యేగా ఉన్న డాక్టర్ జి చిన్నారెడ్డి ని ఎన్నో అవమాన మాటలు మాట్లాడిన ఇలాంటి నాయకులపై పరువు నష్టం వేయడం సమంజసమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో పోరాడిన ఉద్యమకారులపై ఎన్నో కేసులు ఉన్నాయి కానీ పదవులు పొందిన మీ ఇంట్లో మీపై ఎన్ని కేసులు ఉన్నాయో బహిర్గతం చేయాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు.తెలంగాణలో దయ్యాల పార్టీలతో పాటు,దేవత లాంటి కాంగ్రెస్ పార్టీ సైతం ఉందని కాంగ్రెస్ పార్టీ పాలనలో నిరుపేదలందరికీ న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ జాతిపితంగా ప్రొఫెసర్ జయశంకర్ పేరుని ఎప్పటికైనా ప్రజలు గుర్తుపెట్టుకుంటారని అలాంటి ప్రొఫెసర్ జయశంకర్ పేరును వనపర్తి లో నిర్మించబోయే ఐటి టవర్కు పెట్టబోతున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు.వనపర్తిలో తెలంగాణ ఉద్యమకారుల పేరున మెడికల్ కళాశాల వద్ద ఉన్న చౌరస్తాకు తెలంగాణ చౌరస్తా అని తీర్మానించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.వనపర్తి పట్టణంలో తెలంగాణ స్థూపంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తి లోని తెలంగాణ ఉద్యమకారులను సముచితంగా గౌరవించుకుంటామని వారికి ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, 250 గజాల ఇళ్ల స్థలాలు కేటాయించి తీరుతామని ఎమ్మెల్యే వివరించారు.తెలంగాణ నియోజకవర్గ ప్రజల విలువను కాపాడేందుకు తాను కట్టుబడి ఉంటానని వనపర్తి నియోజకవర్గానికి పెద్ద జీతగాడిలా పని చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలువురు తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో సన్మానించి సముచితంగా గౌరవించుకున్నారుకార్యక్రమంలో

మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, వనపర్తి నియోజకవర్గ సమన్వయ కర్త లక్కాకుల సతీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, ఉద్యమకారులు యోగానంద రెడ్డి, విష్ణువర్ధన్ గౌడ్, మహమ్మద్ లతీఫ్, రాజశేఖర్ రెడ్డి, మన్సూర్ ఆలీ, చీర్ల సత్యం సాగర్, ఎండి కాజా, కూరగాయల రవి, ఏఆర్ గౌడ్, దేవన్న నాయుడుతో పాటు పలువురు ఉద్యమ కారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగ పటిష్టత..నీటిమీద రాతలు !

ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వ విద్యారంగం పటిష్టత పేరుతో ఏళ్లుగా కబుర్లు చెప్పి కాలయాపన చేస్తున్నారు. అలాగే ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు తీర్చాల్సిందే. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామిలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. స్కూళ్లకు సరైన వసతులు ఉండవు. టీచర్ల సంగతి సరేసరి. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. ఏటా కనిపిస్తున్న దృశ్యాలే ఇవి. ఇకపోతే జూన్ మాసం వచ్చిందంటే తల్లిడంద్రలు గుండోల్లో దడ పట్టుకుంటుంది. పిల్లకు స్కూళ్లు తెరిచేనాటికి ఫీజులు, పుస్తకాలు, షూస్ ఇలా రకరకాల ఖర్చులు తడిసిమోపెడు అవుతుంటాయి. ప్రభుత్వ స్కూళ్లలో భరోసా లేకపోవడంతో చాలామంది తల్లిదండ్రులు అప్పుల చేసి పిల్లలను ప్రైవేట్ స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. అందుకే ఏటా పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులకు జూన్ నెల భయం పట్టుకుంటుంది. భరించలేని ఫీజుల భారాలు, పుస్తకాలు, యూనిఫాం ఖర్చులన్నీ ఒకే సారి వస్తాయి. నోట్ల కట్టలను కట్టగట్టి పిల్లలను పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో వారం రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరుస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు వచ్చాయని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లమీద ఫోన్లు చేస్తున్నారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రయివేటు పాఠశాల అయితే రూ.50వేలు, కార్పొరేట్ పాఠశాల అయతే రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. హైదరాబాద్ లాంటి నగరంలో పిల్లవాడికి కనీసం 2 నుంచి 3 లక్షల వరకు ఖర్చు అవుతోంది. యూనిఫామ్, పుస్తకాలు, తదితరాలు మళ్లీ అదనమని గుర్తించాలి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్య,వైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు స్జబెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని గత ప్రభుత్వం ప్రయత్నించి విఫలమయ్యింది. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగీషు వద్దా అన్న చర్చ సాగింది. అదీలేదు...ఇదీ లేదన్నట్లుగా రెంటికి చెడ్డ రేవడిలా విద్యారంగం తయారయ్యింది. ముఖ్యంగా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై నియంత్రణ లేకుండా పోయింది. ప్రభుత్వ స్కూళ్లు బలపడితే ప్రైవేట్ దోపిడీ తగ్గుతుందన్న కనీస జ్ఞానం లేకుండా పాలకులు ఉన్నారు. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అన్న మౌళిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? అన్న వారు ఏ పనీ చేయకుండానే పోయారు. నిజానికి ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను, తయారు చేసి టీచర్లను నియమించాల్సి ఉంది.

ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. నిపుణులు మాతృభాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు. బోధన వేరని అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాష లోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాష లోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తు న్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చు కోవడంలో తప్పులేదు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్,హిందీభాషలు నేర్పితే సరిపోతుంది. తెలుగే అర్థం కాక వారి తెగల భాషలో వాలంటీర్లు అనువాదం చేస్తే తప్ప గిరిజన పిల్లలు స్కూలుకు రాని పరిస్థితి వుంది. ఇక ఇంగ్లీషు రుద్దితే బడి మానేస్తారు తప్ప అద్భుతంగా రాణించలేరు. ఇంట్లో తెలుగు, ఊరిలో తెలుగు, సమాజమంతా తెలుగు వినిపిస్తోంది. పుట్టిన దగ్గర నుండి తెలుగు వింటూ, మాట్లాడు తుంటారు. కనుక తెలుగులో క్లిష్టమైన విషయాన్ని కూడా అర్థం చేసుకోడానికి అవకాశం వుంది. ఇంగ్లీషు భాషలో అర్థం చేసుకోవడం కష్టం. ఇంగ్లీషు తెలియని ఇళ్ళు, సమాజం నుండి వివరణ అడిగి తెలుసుకునే అవకాశం తక్కువ. అందువలన ప్రాథమిక విద్యా స్థాయిలో... ఆంగ్ల మాధ్యమం లో విషయ పరిజ్ఞానం, జ్ఞాన సంపాదన కష్టం. పైగా పేదలు తమ పిల్లలకు డబ్బు పెట్టి ట్యూషన్కు పంపించలేరు. టీచర్లను పెట్టి చదివించుకోలేరు. అన్ని విధాలా పేదల పిల్లలు ఇంగ్లీషు మాధ్యమంలో నష్టపోవడం ఖాయం. డబున్న వాళ్లకు అన్ని అవకాశాలు వుంటాయి గనుక ఏ మాధ్యమ మైనా ఫర్వాలేదు. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయోద్యమంగా సాగాలి.

# ఎందరో మహనీయుల పోరాటాల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం -జిల్లా ఎస్పీ:

**ఉదయం న్యూస్ వనపర్తి**



రావుల గిరిధర్ ఐపీఎస్ జిల్లా పోలీసు కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎస్పీజిల్లా ప్రజలకు, పోలీసులకు, రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ. మహోన్నత సేవా, సేవా పతకాలు అందుకున్న పోలీసు సిబ్బందిని అభినందించిన ఎస్పీతెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం,అభివృద్ధి చెందడంలో రాష్టం కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల పాత్ర ఎంతో ఉందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ఉదయం 08:45 నిమిషాలకు జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేసి జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 2014, జూన్ 2న, అధికారికంగా ఏర్పడిందన తెలంగాణ రాష్ట్రం నేటితో పదకొండు సం.రాలు పూర్తిచేసుకుందన్నారు. ఎందరో మహనీయుల పోరాట ఫలితంగా సాధించుకున్నదే.. తెలంగాణ రాష్ట్రమని, రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రజా రక్షణే ధ్యేయంగా శాంతి భద్రతల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేయాలని సమాజం ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని, రాష్ట్ర అభివృద్ధిలో పోలీసులు కృషి చేస్తున్నారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ సిబ్బంది మనస్ఫూర్తిగా కర్తవ్య నిర్వహణ చేయాలని, సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని మరియు అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి, రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో వనపర్తి జిల్లాకు ఇంకా మంచి పేరు, కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని ఆయన కోరారు.
ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు మహోన్నత సేవా, సేవా పతకాలు అందుకున్న పోలీసు సిబ్బంది ని జిల్లా ఎస్పీ అభినందించారు.అనంతరం పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎస్పీ మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ, సునందన, నరేష్ స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ,రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, సిసిఎస్ సీఐ, రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# సంబేపల్లి హై స్కూల్ హెడ్మాస్టర్ గా రామకృష్ణ

**రాయచోటి, జూన్ 02: (ఉదయం ప్రతినిధి)**

అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సుంకర రామకృష్ణ సోమవారం ఉదయం పదవి బాధ్యతలు చేపట్టారు. లక్కిరెడ్డిపల్లి మండలం జాండ్రపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఈయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో సంబేపల్లి మండలం పెద్ద జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కూడా ఈయన పనిచేశారు. ప్రస్తుతం అన్నమయ్య జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులుగా తన సేవలను అందిస్తున్నారు. విద్యా రంగానికి విశేష సేవలు అందిస్తున్న ఈయన మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి తన ప్రధాన లక్ష్మని అన్నారు. చదువు పరంగా విద్యార్థుల పురోభివృద్ధికి కృషి చేస్తానని, గొప్ప కీర్తి కలిగిన సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరు ప్రతిష్టలు పెంపొందింప చేస్తానని అన్నారు. చదువుపరంగా ఉజ్వల భవిష్యత్తును ఆశిస్తున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వైపుకు అడుగులు వేయాలని ఆయన సూచించారు. ఇప్పటివరకు సంబేపల్లి హై స్కూల్ అభివృద్ధికి విశేష కృషి చేసిన మడితాటి నరసింహారెడ్డి డైట్ కళాశాల సీనియర్ లెక్చరర్ గా వెళ్లడం వలన ఆయన స్థానంలో ఈయన బాధ్యతలు చేపట్టారు.ప్రధానోపాధ్యాయులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన రామకృష్ణకు పాఠశాల సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రెడ్డయ్య రెడ్డి, చంద్రశేఖర్ శెట్టి మరియు ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.నూతన హెడ్మాస్టర్ కు అభినందనలు తెలుపుతున్న ఉపాధ్యాయ సిబ్బంది

# ప్రగతి జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు జరుగుచున్నవి

**ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్న వారిపై లీగల్ గా చర్యలు**

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం ) ఉదయం ప్రతినిధి**




కమలాపురం పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాల యందు ఇంటర్ అడ్మిషన్లు జరుగుచున్నవని కళాశాల కరస్పాండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో, వాట్సప్ గ్రూపులలో తప్పుడు ప్రచారాలను చేపడుతున్నారని అటువంటి వారిపై లీగల్ గా చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులకు సాధారణ ఫీజులతో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్న తమ కళాశాలను ఎదుర్కొనలేక బ్లాక్ మెయిలింగ్ పాల్పడుతూ కొందరు అధికారులను అడ్డుపెట్టుకొని తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అటువంటి వ్యక్తులకు త్వరలోనే లీగల్ నోటీసులు పంపనున్నట్లు పేర్కొన్నారు.
విద్యార్థులు,తల్లిదండ్రులు వాట్సాప్ లలో వచ్చే తప్పుడు కథనాలను నమ్మవద్దని ఒక ప్రకటనలో కోరారు.

# నిరుపేదలకు ఇళ్ళు, ఇళ్లస్థలాలు ఇవ్వాలి



**సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి..**

**దేవనకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో భారీ ధర్నా...**

**ఉదయం న్యూస్ :దేవనకొండ జూన్ 2**

ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలు చేసి, నిరుపేదలకు రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు లు డిమాండ్ చేశారు.సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి పిలుపుమేరకు దేవనకొండ సిపిఐ కార్యాలయం నుండి తహసీల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి వడ్డే. రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదలకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాల నిర్మాణం కోసం కేటాయించి 5 లక్షల రూపాయలు నిర్మాణానికి మంజూరు చేస్తామని హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా రైతులకు ఏడాదికి ఆర్థిక సహాయం, చదువుతున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు అదేవిధంగా 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి నెలకు ?3000 వీటితోపాటు ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు, నెలకు 1,500 రూపాయలు మహిళలకు, మూడు గ్యాస్ ఉచిత సిలిండర్లు ఇస్తామన్న హామీలు అమలు నోచుకోకపోవడం పట్ల సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. అమరావతి, పోలవరం నిర్మాణాలకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నిధులను కేటాయించి ఇతర ప్రాంతాల అభివృద్ధి పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటని విమర్శించారు.కార్పొరేటు వ్యక్తులకు ఎకరా 99 రూపాయల కు లీజుకు ఇస్తూ మరోవైపు నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఎందుకు ఇవ్వడం లేదని, నిరుపేదలు అంటే ఇంత నిర్లక్ష్యమా ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీలలో మౌలికమైన సదుపాయాలు కల్పించాలన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలు చేసేంతవరకు ఉద్యమాలు కొనసాగిస్తామని, నిరుపేదల ఇళ్ల స్థలాల పట్ల నిర్లక్ష్యం చేయకుండా వారికి న్యాయం చేసే విధంగా అధికారులు కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ప్రసాద్, శేఖర్, బజారి, నరసింహులు, కిష్టన్న, కొండన్న, హరిచంద్ర, వీరాంజనేయులు, రంగస్వామి, రామంజి, అశ్వద్ధామ, బాలాజీ, నరసింహులు, మునిస్వామి, కోదండ, రమేష్, జహంగీర్ భాష, మహమ్మద్, రాము, ధర్మరాజు, చంటి, పెద్ద రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా రేషన్ పంపిణీ జరగాలి

**రాయచోటి,, జూన్ 02:**



(ఉదయం ప్రతినిధి) అన్నమయ్య జిల్లాలోని 1123 చౌక ధరల దుకాణాల ద్వారా అత్యంత పారదర్శకంగా రేషన్ పంపిణీ జరగాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ మాసం నుండి చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ మరియు 65 సంవత్సరాల పైబడిన వారికి ఇంటి వద్దనే రేషన్ పంపిణీ జరగనున్న నేపథ్యంలో ఆదివారం ఉదయం అన్నమయ్య జిల్లా రాయచోటి లో రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఆదివారం ఉదయం చెన్న ముక్క పల్లి (షాప్ నెంబర్ 31) మరియు రెడ్డివారి పల్లి (షాప్ నెంబర్ 1) లలో రేషన్ పంపిణీని పునః ప్రారంభించి, పలువురు లబ్ధిదారులకు రేషన్ అందించారు.
అనంతరం 65 సంవత్సరాల పైబడిన వారికి ఇంటి వద్దనే రేషన్ అందేలా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న రేషన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, రెడ్డివారి పల్లికి చెందిన రాజారెడ్డి, చెన్న ముక్క పల్లె కు చెందిన వెంకటరెడ్డి, మరియు చెన్న ముక్క పల్లె కు చెందిన దుగ్గిరెడ్డి లకు వారి ఇంటి వద్దనే స్వయంగా 10 కేజీల బియ్యం, అర్ధ కేజీ చక్కెర రేషన్ పంపిణీ చేసి వారితో వివిధ విషయాలు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..అన్నమయ్య జిల్లాలో మొత్తం 1123 చౌక ధరల దుకాణాలు ఉన్నాయని, మొత్తం రేషన్ కార్డులు 4,97,969 ఉన్నాయని, మొత్తం రేషన్ కార్డుల ద్వారా 14,82,094 మంది సభ్యులు రేషన్ ద్వారా లబ్ది పొందనున్నారని పేర్కొన్నారు. ఇందులో 65 సంవత్సరాల పైబడిన కార్డుల సంఖ్య 53,707 గా ఉందని, ఈ కార్డుల ద్వారా 69,336 మంది సభ్యులు లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. ప్రతినెల 01 నుండి 15 తారీకు వరకు ఉదయం 08 నుండి 12 గంటల వరకు సాయంత్రం 04 నుండి 08 గంటల వరకు రేషన్ పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు. ఏక లేదా ద్విసభ్య కార్డులలోని వారి వయస్సు 65 సంవత్సరాల పైబడి వారికి, దివ్యాంగులకు వారి ఇంటి వద్దనే రేషన్ పంపిణీ ఒకటో తేది నుండి 05 వతేది వరకు 12 గంటల నుండి 4 గంటల మధ్య సమయములో పంపిణి చేయబడుతుందన్నారు. చౌక ధరల దుకాణముల ద్వారా బలవర్థకమైన బియ్యము, చెక్కర, కొన్ని దుకాణముల నందు జొన్నలు కూడా అందుబాటులో ఉన్నాయని, బియ్యము మరియు జొన్నలు పూర్తిగా ఉచితమని పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డుదారులకు చెక్కర అరకిలో ఏ రు.17/- కు, అంత్యోదయ కార్డుదారులకు చెక్కర ఒకకిలో ఏ 13.50/- కు లభిస్తుందని, కార్డుదారులు తప్పక రసీదు పొందవలెనని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రఘురాం, ఆ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ప్రజల సంతృప్త స్థాయి పెరిగేలా పీజీఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.
ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా సంయుక్త కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులురాయచోటి పట్టణానికి కి చెందిన పల్లా వనజ.కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్న తమకు ఇంటిస్థలం మరియు ప్రభుత్వం తరఫున ఇంటిని మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు.సుండుపల్లి మండలం కొండల తూర్పు గ్రామానికి చెందిన పి. లక్ష్మీదేవి.. ఒంటరి మహిళగా జీవనం సాగిస్తున్న తనకు .. బియ్యం కార్డు, రేషన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు.
రైల్వే కోడూరు మండలం ఎస్.కొత్తపల్లి గ్రామానికి చెందిన కె. వెంకట నరసమ్మ, పక్షవాతంతో బాధపడుతున్న తనకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఎస్ డి సి రాఘవేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న జీవనోపాధి సాధనాలను సద్వినియోగం చేసుకొని తమ జీవితాన్ని మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.సోమవారం రాయచోటి కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా.. జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో 6 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.4.29 లక్షల విలువైన జీవనోపాధి సహాయక ఉపకరణాలను లబ్ధిదారులకు కలెక్టర్ పంపిణీ చేశారు.ఇందులో.ముగ్గురు లబ్ధిదారులకు ఒక్కొక్కటి రూ 90వేలు విలువ చేసే 3 ఎలక్ట్రికల్ రెట్రో ఫిట్టెడ్ మూడు చక్రాల స్కూటర్లు, ఇద్దరు లబ్ధిదారులకు.. ఒక్కొక్కటి రూ.42వేలు విలువగల 2 బ్యాటరీ ఆధారిత ట్రై సైకిళ్లుబీ ఒక్క లబ్ధిదారుకు రూ.75 వేలు విలువ చేసే హైటెక్ హైడ్రాలిక్ కృత్రిమ కాలు తదితర ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.విభిన్న ప్రతిభావంతులు దివ్యాంగులను ఆదుకునేలా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఈ కార్యక్రమాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు వసతులు అందించబడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జేసి ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ. ఈ వాహనాలు, కృత్రిమ కాలు వారి స్వయం ఉపాధికి తోడ్పాటును అందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఆర్.వి. కృష్ణ కిషోర్, వారి సిబ్బంది, జిల్లా అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సంబరాలు,



**ఉదయం న్యూస్ వనపర్తి.**

రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో సైతం తెలంగాణ దేశానికి దిశా నిర్దేశం చేస్తుందని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ నాగారి కి ప్రీతం అన్నారు సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా ఐడిఓసి ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు ముఖ్య అతిథిలుగా రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రీతం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ముఖ్యఅతిథి ముందుగా కలెక్టర్, శాసనసభ్యులతో కలిసి తెలంగాణ అమరవీరుల స్థూపానికి పుష్పగుచ్ఛంతో నివాళి అర్పించారు. అనంతరం వారు జాతీయ పతాకాన్ని ఎగురవేసి, ప్రజలకు శుభాకాంక్షలను తెలిపారు.
ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ... జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు.రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమంతో పాటు సామాజిక న్యాయంలో సైతం తెలంగాణ దేశానికి దిశా నిర్దేశం చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులకు, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పోరాడిన వారి కుటుంబ సభ్యులను సత్కరించి గౌరవించారు.ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఐడిఓసి ఆవరణలో పోలీస్ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా వైద్యశాఖ, జిల్లా వ్యవసాయ శాఖ, పురపాలక, గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను ముఖ్య అతిథితో పాటు, కలెక్టర్, ఎమ్మెల్యే సందర్శించి తిలకించారూ

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం...వైఎస్ఆర్సిపి

**తుగ్గలి: ఉదయం న్యూస్:**



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ప్రజాసంక్షేమం, అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ఇప్పుడు ప్రజలను నయవంచనకు గురి చేసిన కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు పోరాటాలకు వైసిపి కార్యకర్తలు సిద్ధం కావాలని,సీఎం చంద్రబాబుకు కనువిప్పు కల్గించేందుకు వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి నేతలు పిలుపునిచ్చారు.సోమవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి నివాస గృహం నుండి వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి వెన్నుపోటు కార్యక్రమం పోస్టర్లను ఆవిష్కరించారు.అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో జడ్పిటిసి పులికొండ నాయక్,వైసీపీ నాయకులు వైసిపి రైతు విభాగ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి,ఎర్రగుడి రామచంద్రా రెడ్డి,రాతన మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్,నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డి లు మాట్లాడుతూ నెల 4న ఉదయం 10 గంటలకు పత్తికొండ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగే వెన్నుపోటు ర్యాలీలో పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, తొలి సంతకాలకు వన్నె తెచ్చిన నాయకులు దివంగత నేత వైఎస్సార్, ఆయన తనయుడు వైఎస్ జగన్ అని గుర్తు చేశారు.చంద్రబాబు ప్రస్థానమంతా వెన్నుపోటేనని తెలిపారు.గత ఎన్నికలకు ముందు 'సూపర్ సిక్స్'తో పాటు 175 హామీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకూ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో 1.30 లక్షల మందికి సచివాలయ ఉద్యోగాలు,2.50 లక్షలకు పైగా వలంటీర్లకు అవకాశం కల్పించారన్నారు.జగన్ హయాంలో అభివృద్ధి ఎంతో జరిగింది అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకాన్ని 2023?24 విద్యా సంవత్సరం నకు కూడా అమలు చేయాలన్నారు. అలాగే రైతులకు కూడా గత సంవత్సరం కు సంబంధించి ఆర్థిక సాయం అందించాలన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అన్ని నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మండల కోఆప్షన్ సభ్యులు చాంద్ భాష, నునసారాళ్ళ గోపాల్ రెడ్డి,డాక్టర్ రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మామిల్లకుంట సత్తప్ప,దేవరాజు,బోల్లవానిపల్లి శేఖర్ రెడ్డి, గిరిగేట్ల రఘురాం రెడ్డి,మీటే సర్పంచ్ సలహాదారుడు రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో పోషక మరియు ఆరోగ్య భద్రత

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



వికసిత కృషి సంకల్ప అభియాన్ 15 రోజుల కార్యక్రమంలో భాగంగా బ్రహ్మంగారిమఠం మండలంలోని మల్లేపల్లి సోమిరెడ్డిపల్లి పలుగురాళ్లపల్లి గ్రామపంచాయతీలో చిరుధాన్యాల పోషక మరియు ఆరోగ్య భద్రత అంశం ఆధారంగా కార్యక్రమం నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి బాలకృష్ణ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు జాతీయ చిరుధాన్యం పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ బి సుబ్బరాయుడు మాట్లాడుతూ చిరుధాన్యాల రకాలు వాటి లక్షణాలు యాజమాన్య పద్ధతులు విలువ ఆధారిత జోడింపు చేయడం చీడ పీడల నివారణ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు మరో శాస్త్రవేత్త డాక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ రైతులు పంటలను సాగు చేసే ముందు తమ పొలంలో మట్టి నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించి అందులో వచ్చే ఫలితాలను బట్టి సాగు చేసే పంటలకు పోషకాలను అందించాలన్నారు. కెవికె శాస్త్రవేత్త డాక్టర్ ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ దానిమ్మ,మిరప,అరటి,నిమ్మ బత్తాయి పంటల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. మొక్కలను ఎక్కడపడితే అక్కడ కొనుగోలు చేయకుండా నాణ్యమైన మొక్కలను కొనుగోలు చేసి మంచి దిగుబడులు సాధించాలన్నారు. అనంతరం వివిధ రకాల పంటలకు సంబంధించిన కరపత్రాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసులు రెడ్డి వ్యవసాయ శాఖ అధికారి ప్రవీణ్, గ్రామ వ్యవసాయ సహాయకుడు సాయి కుమార్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు చంద్ర ఓబులరెడ్డి, మల్లె పల్లె సర్పంచ్ భర్త నారాయణ, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి రైతు సంఘం అధ్యక్షుడు ఊటుకూరు సిద్ధారెడ్డి, రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాల్లో రెండు 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలాలు,నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలి:-సీపీఐ,ఏఐవైయఫ్

**బి.మఠం తహశీల్దార్ గారికి వినతిపత్రం సమర్పించిన సీపీఐ నాయకులు...**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని విముక్తి చేసి అర్హులైన పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలము ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రెండు ఎకరాల సాగు భూమి,టిడ్కో ఇల్లు పంపిణీ చేయాలని, సూపర్ సిక్స్ పథకాల అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (%ఎజూఅ%) మరియు అఖిల భారత యువజన సమాఖ్య %ూఃఖీ% అధ్వర్యంలో సోమవారం బి.మఠం డిప్యూటీ తహశీల్దారు జాన్సన్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు నారాయణ,%ూఃఖీ% జిల్లా అధ్యక్షులు పెద్దుళ్లపల్లి ప్రభాకర్ లు మాట్లాడుతూ...... పాలక ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇండ్లు ఇస్తాం,ఇంటి స్థలం ఇస్తాం,రేషన్ కార్డుతో పాటు మౌలిక సదుపాయాలైన రోడ్లు,కాలువలు,వీధిలైట్లు,24 గంటలు త్రాగునీరు అందిస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలతో ఓట్లు దండుకొని అధికారంలోకి రాగానే ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలిచ్చి ప్రజలు ప్రజా సమస్యలను పూర్తిగా పక్కకు నెడుతున్నారని వారు ఆరోపించారు.దశాబ్దాల తరబడి పేదలు సొంత ఇంటి కల నెరవేర్చుకోవడం కోసం అధికారులు అధికార పార్టీ నేతల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న ఫలితం దక్కడం లేదన్నారు.గత ఐదు సంవత్సరాల జగన్ పాలనలో జగనన్న కాలనీల పేరుతో కేవలం ఒక సెంటు జాగా ఇచ్చి తక్షణం ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోకపోతే రద్దు చేస్తామన్న షరతులతో భయపడి ప్రజలు ఐదు రూపాయలు పది రూపాయలు వడ్డీలకు అప్పు తెచ్చి కట్టి చేసిన అప్పు తీర్చుకోలేక తాకట్టు పెట్టే పరిస్థితికి వచ్చారన్నారు. నివాసయోగ్యం కానీ ప్రాంతాలలో ఇవ్వడం వల్ల చాలామంది ప్రజలు ఇంటి స్థలాలు తీసుకోవడానికి నిర్మాణం చేపట్టడానికి నిరాకరించారన్నారు.చంద్రబాబు తాను అధికారంలోకి రాగానే గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి 4 లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి చేయిస్తానని ప్రకటించారు కానీ ఇంటి స్థలానికి అర్హులు కావాలంటే లో గతంలో ఎప్పుడూ ఎక్కడా స్థలం మంజూరు కూడా చేయబడి ఉండకూడదు అన్న షరతు పేద ప్రజల ఆశలపై నీళ్లు చల్లినట్లే అన్నారు.గత జగన్ ప్రభుత్వంలో ఇంటి స్థలం మంజూరయ్యి కూడా ఇంటి స్థలం సరిపోదని,నిర్మాణ వ్యయం సరిపోదని కట్టుకొని వారికి,గుణాది లెవెల్లో ఉన్న వారిని కూడా పరిగణించకపోవడం విచారకరమన్నారు.గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 32 లక్షల మంది ఇంటి స్థలం పొందినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నప్పటికీ కట్టుకొని వారికి ప్రస్తుత ప్రభుత్వంలో స్థలము నిర్మాణ వ్యయాన్ని పెంచి నిర్మాణ దశలో ఉన్న వారికి అదనపు సహాయాన్ని పెంచి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.భూమి లేని నిరుపేదలకు రెండు ఎకరాల సాగు భూమి ఇవ్వాలన్నారు. పేదలకు ఇంటి స్థలం ఇవ్వడానికి నిరాకరిస్తున్న అధికారులు కళ్ళముందే విలువైన ప్రభుత్వ వంక వాగు,చెరువు,రస్తా,అసైన్డ్, దేవాదాయ,ఈనామ్,వక్ఫ్, అటవీ భూములు చివరకు స్మశానాలు కూడా వదలకుండా ఆక్రమించి అమ్ముకునే డీకేటి మాఫియా కొమ్ము కాస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన రి సర్వే 22 ఏ చట్ట సవరణ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వల్ల ప్రభుత్వ,ప్రైవేటు భూములకు రక్షణ ఉండదని గగ్గోలు పెట్టి తాను అధికారంలోకి రాగానే మూడు చట్టాలను రద్దు చేస్తానని చెప్పిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మొదటి రెండు చట్టాలను పునరుద్ధరించి విలువైన ప్రభుత్వ భూములు పేదల భూములు అడ్డగోలుగా ఆక్రమించుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేశారన్నారు.గతంలో పోరాడి సాధించుకున్న భూ సంస్కరణ చట్టాన్ని అధికార పార్టీ నేతలు చుట్టంగా మార్చుకొని వందల ఎకరాల భూములు ఆక్రమించుకొని చుట్టూ సోలార్ ఫెన్సింగ్, మధ్యలో విలాసవంతమైన ఫామ్ హౌస్ సంస్కృతిని పెంచి పోషిస్తూ వారి కొమ్ము కాస్తున్న రెవెన్యూ పోలీస్ యంత్రాంగం విధి లేక పేదవాడు జానెడు జాగాలో గుడిసె వేసుకుంటే ఆగ మేఘాల మీద గుడిసె పీకి పెట్టి కేసులు పెట్టి జైలకు పంపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించి అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు సాగు భూమి పంచాలని సిపిఐ చేపట్టిన దశల వారి పోరాటంలో భాగంగా ఇదివరకే వార్డు సచివాలయం,మండల తాసిల్దారు,ఆర్డిఓ కార్యాలయాల వద్ద, కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలు చేసినా ప్రభుత్వం వైపు నుంచి నిర్దిష్ట కార్యాచరణ ప్రకటించకపోవడంతో మలిదశ పోరాటానికి శ్రీకారం చుట్టినట్లు వారు తెలిపారు.

# నకిలీ విత్తనాలు అమ్మి సొమ్ము చేసుకుంటున్న వారిపై నిఘా ఉంచాలి

**నకిలీ పత్తి విత్తనాలు అరికట్టాలని మన**

**రైతులకు అన్ని రకాల సబ్సిడీ విత్తనాలు ఇవ్వాలని**

**కౌతాళం ఉదయం న్యూస్ :**



నకిలీ విత్తనాలమ్మి సొమ్ము చేసుకుంటున్న వారిపై నిఘా ఉంచాలని ప్రభుత్వము రైతులకు అందించే పెట్టుబడి సహాయం ఇవ్వాలని. నకిలీ పత్తి విత్తనాలు అరికట్టాలని నకిలీ విత్తనాలపై అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య మాట్లాడుతూ వర్షాలు ముందుగా రావడం వల్ల సేద్యం చేసుకుని రైతులు విత్తనాలు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. ముందు వర్షాలకు కొంతమంది రైతులు అప్పుడే పత్తి విత్తనాలు తెచ్చుకొని విత్తనాలు వేసినారు. ప్రభుత్వము ఇంతవరకు సబ్సిడీ విత్తనాలు సప్లై చేయకపోవడం వల్ల రైతులు రకరకాల కంపెనీల పేరుతో కొత్త కొత్త పేర్లతో పత్తి విత్తనాలు మార్కెట్లో వచ్చినయి ,ఏ విత్తనం వేయాలో తెలియక రైతులు చెప్పిన విత్తనాలు ,అంగళ్లో పత్తి విత్తనాల అమ్మే వాళ్ళు చెప్పే విత్తనాలు తెచ్చుకొని చాలా మోసపోతున్నారు వ్యవసాయ అధికారులు ఫలాలు విత్తనాలు వేయాలని ఎక్కడ కూడా ఏ రైతు కూడా తెలియజేయడం లేదు అని వారు అన్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రాంతం నుంచి కల్తీ విత్తనాలు మార్కెట్లో విచ్చలవిడిగా వ్యాపారస్తులు అమ్ముతున్నారు. కొంతమంది దళారు దారులు ఇతర ప్రాంతాల నుంచి కల్తీ పత్తి విత్తనాలు తీసుకువచ్చి రైతులను మోసం చేస్తున్నారు అని వారన్నారు. వెంటనే వ్యవసాయ అధికారులు ఎవరైతే కల్తీ పత్తి విత్తనాలు అమ్ముతారు కనుక్కొని వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసినారు .

ప్రభుత్వము రైతులకు సబ్సిడీ విత్తనాలు పత్తి ,వేరుశనగ, కొర్రలు ,సజ్జలు ,జొన్నలు, కందులు, ఇతర అన్ని రకాల సబ్సిడీ విత్తనాలు రైతులకు సప్లై చేయాలని వారు అన్నారు. ప్రభుత్వ ము రైతులకు అందించే పెట్టుబడి సహాయం వెంటనే అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేసినారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు వెంకటేశులు ఉపాధ్యక్షులు మల్లయ్య నాయకులు అయ్యప్ప ఈరన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం



**ఉదయం న్యూస్ చాగలమర్రి**

02-06-2025, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు భారత వ్యవసాయ పరిశోధన మండలి సంయుక్తంగ కృషి విజ్ఞాన కేంద్రం యాగంటిపల్లె శాస్త్రవేత్త శ్రీ బాలరాజు గారి అద్వర్యం లో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం చాగలమర్రి మండలం లోని ముత్యాలపాడు, కదిరి పురం తండా మరియు పెద్ద వంగలి గ్రామాల నందు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో శాస్త్రవేత్తలు ఖరీఫ్ ముందు చేపట్టాల్సిన సన్నద్ధత కార్యక్రమాలపై వివరించారు.

1. భూసారా ఆధారిత ఎరువుల యాజమాన్యం మరియు ప్రస్తుతం పంటల్లో వేయాల్సిన ఎరువుల మోతాదును వివరించారు.
2. పచ్చి రొట్ట పైర్లు, జీవ నియంత్రణ పద్ధతులు పాటించి, నాణ్యమైన విత్తనాలను వాడి అధిక దిగుబడులు పొందాలన్నారు.
3. సస్యరక్షణ చర్యలైన విత్తన శుద్ధి పై అవగాహన కల్పించారు.
4. వ్యవసాయ శాఖ అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.
5. ఉద్యాన పంటల్లో ప్రస్తుతం చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు.
6. మేలైన పశు పోషణ యాజమాన్యం చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి ఐ సి ఏ ఆర్ - ఐ. ఐ. ఎమ్. ఆర్. శాస్త్రవేత్త %ణతీ%. శ్రీనివాస్ గారు, కేవీకే శాస్త్రవేత్త %ణ%. బాలరాజు గారు, చాగల మర్రి మండల వ్యవసాయ అధికారి, శ్రీ. రంగ నేతాజీగారు, %ణ=ా% నంద్యాల %ూణా% శ్రీ చెన్నయ్య గారు, %ూా% శ్రీమతి ప్రభావతమ్మ గారు, పశు సంవర్ధక శాఖ నుండి శ్రీమతి దీపా కుమారి గారు, %ూపీూ% నుండి హరిబాబు, %్యాజచీఖీ% నుండి నరేష్ మరియు %వాూా/ఎనూ% లు నవీన్ కుమార్ రెడ్డి, శ్రీమతి ఉమా, జయకృష్ణ, సర్పంచులు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఆదోని పట్టణంలో నిజాముద్దీన్ కాలనీ, కాజిగడ్డ, ఎన్టీఆర్ నగర్, వెంకటేశ్వర కాలనీ పరిధిలో పరిశీలన పర్యటన

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**




సోమవారం:- మున్సిపల్ కమిషనర్ శ్రీ కృష్ణ గారు మరియు కౌన్సిలర్ శ్రీ ఫయాజ్ అహ్మద్ తో కలిసి నిజాముద్దీన్ కాలనీ, కాజిగడ్డ, ఎన్టీఆర్ నగర్, వెంకటేశ్వర కాలనీ పరిధిలో పర్యటించడం జరిగింది. పర్యటన సందర్భంగా కౌన్సిలర్ శ్రీ ఫయాజ్ అహ్మద్ ఈ ప్రాంతంలోని ప్రధాన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.ముఖ్యంగా కాలనీలలోని మురుగుదొడ్ల సమస్యపై దృష్టి సారించి, నూతన మురుగుదొడ్లు నిర్మించాలని కోరారు.కాలనీలోని నీటి సమస్య తీవ్రంగా ఉందని, అందుకే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కాలనీలోని పాత పెద్దకూర కమేలను మార్చాలని సూచించారు.కౌన్సిలర్ గా ఈ సమస్యల పరిష్కారానికి సంబంధించిన నివేదికను కమిషనర్ కు సమర్పించగా, కమిషనర్ సమస్యలపై దృష్టి సారించి త్వరితగతిన పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారులకు తెలియజేశారు. సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ మరియు కౌన్సిలర్, కృషి చేస్తారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కరెంటు తీగలు తగిలి విద్యార్థినికి తీవ్ర గాయాలు

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



చాగలమరి మండలం కే పీ తాండ నందు ఆదివారం సాయంత్రం ధనక నాయక్, బీమా బాయ్ దంపతుల కుమార్తె రజిత బాయ్( 13) ఇంటి వద్ద తోటి స్నేహితులతో కలసి ఆడుకుంటూ వాటర్ ట్యాంక్ మెట్లు ఎక్కుతుండగా పక్కనే ఉన్న విద్యుత్ తీగలు తగిలి రజిత బాయ్ కు తీవ్ర గాయాలయ్యాయి.గాయపడిన బాలికను చికిత్స నిమిత్తం చాగలమర్రి కేరళ హాస్పిటల్ కు తీసుకు వెళ్లడం జరిగింది. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం కడప రిమ్స్ హాస్పిటల్ కు బాలికను తీసుకువెళ్లారు. కేపీ తాండ గ్రామంలో కరెంటు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని పలుమార్లు మండల విద్యుత్ అధికారులకు తెలియజేసిన కూడా వారు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి ట్యాంకి కి దగ్గరగా ఉన్న కరెంటు తీగలు తొలగించి మళ్లీ ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది.

## ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల శ్రీశైలం వారి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**




యోగాంధ్ర కార్యక్రమం లో భాగంగా నంద్యాల జిల్లా శ్రీశైలం లో శనివారం రోజు 1500 మందితో శ్రీశైలం దేవస్థానం వారు యోగాంధ్ర- 2025లో యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అన్ని విభాగాల సిబ్బంది, స్థానికులు, మరియు యాత్రికులు పాల్గొన్నారు. శనివారం రోజు జరిగిన యోగాంధ్ర కార్యక్రమం లో నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, శ్రీశైల దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎం. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. యోగా గురువు గంధవల్ల సుబ్రహ్మణ్యం 1500 మందితో వివిధ రకాలు అయిన యోగాసనాలు చేయిస్తూ ప్రతి యోగాసనము గురించి వివరించడం జరిగింది. ఈ యోగ కార్యక్రమంలో శ్రీశైలం ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.స్వరూప నిర్వహించి వచ్చిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.

## శ్రీమతి చింతకుంట నారాయణమ్మ మృతికి రెడ్యం సంతాపం.

**మైదుకూరు బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ఖాజీపేట మండలం, రావులపల్లి కు చెందిన వైఎస్ఆర్సిపి నేత మద్దిక నాగేశ్వర్ రెడ్డి మేనత్త, చింతకుంట పెంచల్ రెడ్డి (హెల్త్ డిపార్ట్మెంట్) తల్లి చింతకుంట నారాయణమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.వైఎస్ఆర్సిపి నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం%శీ% వెంకటసుబ్బారెడ్డి సోమవారం ఉదయం రావులపల్లిలోని స్మశాన వాటికలో చింతకుంట నారాయణ మృతదేహంపై పూలమాలవేసి ఘన నివాళి అర్పించి, సంతాపం వ్యక్తపరిచారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఆమె మృతి బాధను కలిగించిందని రెడ్యం%శీ% ఆవేదన చెందారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నేత మల్లె ఓబయ్య యాదవ్, మద్దిక నాగేశ్వర్ రెడ్డి, పోలు ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం కమీషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గాడ్స్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అదేవిధంగా, కమీషనరేట్ పరిపాలన కార్యాలయం సిపిఓ, వద్ద ఏసిపి సీసీఆర్బి, జి.విజయ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

పతాకావిష్కరణ అనంతరం గౌరవ వందనాలు స్వీకరించి, కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో కమీషనరేట్ లోని పోలీసు ఉన్నతాధికారులతోపాటు, మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కౌతాళం నందు కీర్తన గోల్డ్ లోన్...

ప్రారంభోత్సవ కార్యక్రమములో మంత్రాలయం తెదేపా సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య ..



**కౌతాళం ఉదయం న్యూస్**

కౌతాళం నందు కీర్తన గోల్డ్ లోన్ వారి ఆహ్వానం మేరకు నూతన ఆఫీసు ప్రారంభ కార్యక్రమములో పాల్గొనడం జరిగినది. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఖర్చులను తగ్గిస్తూ, తక్కువ వడ్డీతో బంగారు ఆభరణాలు మీద నగదు అందిస్తారని అవసరమైన వారు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో తెదేపా సీనియర్ నాయకులు కురువ వీరేష్, ముకన్న, రమేష్, కృష్ణ, క్లస్టర్ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, కురువ ఆదినారాయణ, స్టాఫ్ ఉమేష్ గౌడ్, విష్ణు, వహీద్ బాషా, వీరేశ్వరీ, బసవరాజు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎవరి పాలు ఎవరి ఖాతాలో ఉద్యమాలు?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

విత్తు నాటింది ఎవరు ఫలాలు తింటుంది ఎవరు
పని చేయని వారు సైతం ఉద్యమకారులుగా ప్రచారం?
అడ్రస్ లేని అసలైన ఉద్యమకారులు
తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన మిగతావారు ఉద్యమ కారులు కారా,
పార్టీలతో ఉంటేనే ఉద్యమకారులా
అసలు ఏమిటి ఉద్యమకారుడి అర్హత.
ప్రభుత్వం ముందు బోలెడన్ని ప్రశ్నలు!
నిజమైన ఉద్యమకారులపై కమ్ముకున్న నీలి నీడలు

ఎవరి పాలయ్యింది తెలంగాణ అంటూ గత ప్రభుత్వ పాటలు పాడుకున్నాము. ఉద్యమ కారులకు గుర్తింపు లేదంటూ విమర్శల అస్త్రాలు సాధించాం వర్తమానంలోకి వస్తే ఎవరి పాలయ్యిందిరో ఉద్యమం. అంటూ కొత్తగా పాడు కోవలసిన పరిస్థితి. చెట్టు ఒకరిది ఫలాలు మరొకరివి ఒకరి చెట్టు పేరు చెప్పి మరొకరు కాయలు అమ్ముకునే పరిస్థితి, అసలు ఏం జరుగుతోంది ఇక్కడ నిజమైన ఉద్యమకారుడు ఎవరు. ఎవరి వల్ల తెలంగాణ కల సహకారం అయింది. ప్రస్తుతం ఎవరు తెలంగాణ ఉద్యమకారులుగా చలామణి అవుతున్నారు. ఈ ప్రశ్నలన్నింటికీ సమాధాన్ని వెతుక్కుంటూ ముందుకు వెళితే:

**నాటి ఉద్యమ బాట?**

తెలంగాణ ఉద్యమం రెండవ దశ ప్రారంభమై పాతికేళ్లు కావస్తోంది మొదట ఒక పార్టీతో ఒక వ్యక్తితో ప్రారంభమైన ఈ ఉద్యమం క్రమక్రమంగా పుంజుకుంటూ వచ్చింది. తెలంగాణ ఇవ్వాల్సిందే అంటూ నరనరానా ఉద్యమాన్ని నింపుకున్న తెలంగాణ ప్రజలు పోరాటరంగంలో అడుగు పెట్టారు. వివిధ కుల సంఘాలు, వివిధ మత సంఘాలు, వివిధ ఉద్యోగ కార్మిక సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, జర్నలిస్టులు, వ్యాపార సంఘాలు.. ఒకటేమిటి అన్ని వర్గాలు తెలంగాణ ఉద్యమమే లక్ష్యంగా, తెలంగాణ సాధన కర్తవ్యంగా ముందుకు సాగాయి. మరోవైపు అప్పటి టీఆర్ఎస్ తో పాటు కాంగ్రెస్, బిజెపి, ఇతర పార్టీలలోని నాయకులు కూడా తెలంగాణ పోరాటం వైపు అడుగులు వేశారు. సకలజనుల సమ్మె, ధూమ్ ధాం, ఉద్యోగ సంఘాలు, జర్నలిస్ట్ సంఘాలు పెన్ డౌన్, రైలు రోకో, వంట వార్పు, ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి వంటి కార్యక్రమాలలో పెద్ద ఎత్తున అన్ని వర్గాలు పాల్గొన్నాయి. మరోవైపు కళాకారులు కూడా తమ ఆటపాటలతో ఉద్యమానికి ఊపిరి పోశారు. దీనిపై స్పందించిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకునేందుకు మార్గం సుగమం చేశారు. ఇందులో కేసీఆర్ కీలక పాత్ర పోషించినప్పటికీ అన్ని వర్గాల పోరాటంతోనే తెలంగాణ స్వప్నం సాకారమైందనేది స్పష్టం. ఇక వర్తమానం



లోకి వస్తే,

**ఏరీ ఉద్యమకారులు?**

ప్రస్తుతం తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఉద్యమకారులు కుప్పలు తెప్పలుగా పుట్టుకు వస్తున్నారు. కానీ వీరిలో నిజమైన తెలంగాణ ఉద్యమకారులు ఎవరు అన్నదే ప్రశ్న. ఎందుకంటే అప్పట్లో ప్రధానంగా తెలంగాణ ఉద్యమం కోసమే ఏర్పాటు అయిన తెలంగాణ జేఏసీ సభ్యులు గానీ, ఉద్యోగ, ఉపాధ్యాయ, జర్నలిస్టు సంఘాల సభ్యులు కానీ ఎక్కడ కనిపించడం లేదు. అలాగే పార్టీలకు అతీతంగా ఉద్యమకారులను గుర్తించాల్సి ఉండగా కేవలం ఒక పార్టీకే సంబంధించిన ఎక్కువ నేతలు ఉద్యమకారులుగా చలామణి అవుతున్నట్లు కనిపిస్తుంది. గతంలో కెసిఆర్ పార్టీలో పని చేసిన నాయకులు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో కూడా తిరుగుతున్నారు. వాళ్లే వీలు వీళ్లే వాళ్ళు అన్నట్టు ఉంది పరిస్థితి. మరి చిత్తశుద్ధితో ప్రాణాలకు తెగించి, పోలీసుల లాఠీ దెబ్బలను భరించి ఉద్యమంలో ముందుకు సాగిన అసలైన ఉద్యమకారులు ఎక్కడున్నట్లు.. ఏమైనట్లు.. అన్నదే ప్రశ్న. ప్రస్తుతం ఉన్న వారిలో కొంతమంది ఉద్యమకారులు ఉన్నప్పటికీ చాలామంది షో పుటప్.. ఉద్యమకారులు ఉన్నారనే విమర్శలు ఎక్కడ చూసిన వినిపిస్తున్నాయి. వీరిని ఉద్యమకారులుగా గుర్తించి ప్రభుత్వం ఫలాలను అందజేస్తే నిజమైన ఉద్యమకారుల పరిస్థితి ఏమిటన్నది ప్రశ్న. ఇళ్ల స్థలాలు ఇవ్వాలి, తెలంగాణ విగ్రహం ఏర్పాటు చేయాలి అన్న ఆలోచన మంచిదే అయినప్పటికీ అసలు జెండా పాతింది ఎవరు..? పదేళ్ల అనేక కష్టాలను భరించి ఉద్యమంలో పోరాడింది ఎవరు. ఆ తరువాత పదవులు అనుభవించింది ఎవరు..? అన్నది ఒక్కసారి గుర్తిస్తే నిజమైన ఉద్యమకారులను గౌరవించినట్లు అవుతుంది.

**మీరు సరి.. మేము మరి?**

తెలంగాణ ఉద్యమంలో అడుగడుగున ఉద్యమాన్ని తమ అక్షరాల ద్వారా వెలుగులోకి తెచ్చి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా కృషి చేయడమే కాకుండా, ప్రత్యక్షంగా కూడా సంఘాల వారిగా ఉద్యమం వైపు నడిచిన ఘనత జర్నలిస్టులది. 2001బి14 మధ్యన జరిగిన ఉద్యమంలో పాత్రికేయుల పాత్రను ఎవరు కాదనలేరు. అప్పట్లో సీనియర్ జర్నలిస్టులుగా ఉన్న కొందరు పాత్రికేయులందరూ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్పంచుకున్నారు. ప్రతి పోరాటానికి తమ అక్షరంతో ప్రాణం పోశారు. కానీ జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని గత ప్రభుత్వానికి గాని, ఇప్పటి ప్రభుత్వానికి గాని ఎలాంటి ఆలోచన రాలేదు. ఇంటి స్థలాల విషయంలో కూడా వారికి ఇప్పటిదాకా మోక్షం లేదు. జర్నలిస్టులు అసలు ఉద్యమకారులా.. కాదా, అన్నదానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. అప్పుడెప్పుడో తెలంగాణ ఆవిర్భావ సమయంలో సీనియర్ జర్నలిస్టులకు గుంపులో గోవిందంలా ఒక శాలువా కప్పి మమ అనిపించారు అది కూడా ఉద్యమంలో పనిచేయుని వారిని కూడా కొందరిని కలుపుకొని అది ఎవరి ప్రాబ్లం కోసం తెలియదు. అది కాదు ఉద్యమకారులుగా జర్నలిస్టులకు మిగతా ఉద్యమకారులకు అందించే ఫలాలు కూడా అందినప్పుడే ప్రభుత్వం వారిని గుర్తించినట్లు అవుతుంది.

**విద్యార్థుల, ఉద్యోగుల పాత్ర మరువలేనిది?**

తెలంగాణ ఉద్యమంలో మొదట లైన్లో వినిపించే ఉద్యమకారుల పేర్లలో ముఖ్యంగా విద్యార్థులు ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు.. మరి వీరంతా ఇప్పుడు ఎక్కడ ఉన్నారు? ఎక్కడ కనిపిస్తున్నారు. సంక్షేమ సంఘాల పేరుట ఉద్యమకారులు చేపడుతున్న కార్యక్రమాల్లో వీళ్లకు సమాచారం ఉందా? అసలు వీరిని గుర్తించారా, అన్న విషయాలు తెలియాల్సి ఉంది. ఉద్యమకారుల ఎంపికలో కూడా

రాజకీయాలు తగవని మరికొందరు పత్రికా కార్యాలయాలకు ఫోన్లు చేసి చెబుతున్నారు. విద్యార్థి నాయకులు ఎంతోమంది తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి కొట్లాడిన వారు ఉన్నారు. కర్షక కార్మిక ఉపాధ్యాయ విద్యార్థి సంఘాల నాయకులు ఈ పోరాటాల్లో ముందున్నారు. అసలు ఉద్యమాల్లో కనిపించని వారు కూడా ఇప్పుడు ఉద్యమకారులుగా చలామణి అవుతున్నారు. గత పదేళ్లలో ఎంతోమంది ఉద్యమకారులు కాని వారు కూడా తెలంగాణ ప్రభుత్వాల్లో పాలుపంచుకొని దర్జాగా కాలం వెళ్లదీశారు. ఇప్పుడు ఉద్యమకారుల సంక్షేమ సంఘం పేరిట చేస్తున్న కార్యక్రమాలు మంచివే అయితే ఎంతమందిని నిజమైన ఉద్యమకారులను గుర్తించారు ప్రజలకు తెలియవలసిన అవసరం ఉంది.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# ఘనంగా బద్వేలు పంచాయతీ రాజ్ డి ఈ ఈ సూర్య నారాయణరెడ్డి పదవి విరమణ వీడ్కోలు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




బద్వేలు పంచాయతీరాజ్ డి ఈ ఈ సూర్యనారాయణ రెడ్డి పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమం ఆదివారం ఎంతో ఘనంగా జరిగింది

గత మూడు సంవత్సరాలుగా ఆయన బద్వేలు పంచాయతీ రాజ్ డి ఈఈ గా పనిచేస్తున్నారు నీతి నిజాయితీలకు మారుపేరుగా మంచి వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు ఒకరిని నొప్పించకుండా బాధ్యతలు నిర్వహించారు ఆయన పదవీ విరమణ సందర్భంగా పంచాయతీరాజ్ ఉద్యోగులు సిబ్బంది ఘనంగా సన్మానించి సత్కరించారు కార్యక్రమంలో కడప పంచాయతీరాజ్ ఎస్సీ శ్రీనివాసులు రెడ్డి బద్వేలు పంచాయతీ రాజ్ ఈ ఈ లక్ష్మీపతి రెడ్డి క్వాలిటీ కంట్రోల్ ఈ ఈ చిత్తూరు సూర్యచంద్ర రెడ్డి నంద్యాల పంచాయతీ రాజ్ ఈ ఈ నాగరాజు మార్కాపురం పంచాయతీ రాజ్ ఈ ఈ జి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# అవినీతికి పాల్పడుతున్న గోపవరం తాసిల్దారు త్రిభువన్ రెడ్డిని విఆర్ఓ మహేశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి. సిపిఐ డిమాండ్

వారి అవినీతిపై సిట్టింగ్ జడ్జిచే విచారణ చేయించాలి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




బద్వేలు భారత కమ్యూనిస్టు.సిపిఐ భవనం నందు. ఆదివారం భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం లో గోపవరం తాసిల్దార్ కార్యాలయంలో అనేక అవినీతి చోటు చేసుకున్నదని ఎన్జీవోలకు కేటాయించిన ప్లాట్ల సైతం నకిలీ పట్టాలతో ఎన్ఓసిలిస్తూ లబ్ధిదారులను గందరగోళానికి గురిచేస్తున్న గోపవరం తాసిల్దార్ త్రిభూ వన్ రెడ్డిని వీఆర్వో మహేశ్వరరెడ్డిని తక్షణం సస్పెండ్. చేయాలని ఆయన డిమాండ్ చేశారు నకిలీ పట్టాలకు కేంద్రంగా మారిన గోపవరం ఎమ్మార్వో కార్యాలయం నేడు బజారునబడి టీ బంకుల దగ్గర ఈ హబ్బులను అవినీతి కార్యాలయంగా ఎన్నుకొని పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని ఈ అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బాలు జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ ఏరియా కార్యవర్గ సభ్యులు పీవీ రమణ పట్టణ సమితి నాయకులు సుధాకర్ రమణ రమణయ్య నాగసుబ్బయ్య రామ సుబ్బారెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని

క్రికెట్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై జాతీయ పతాకావిష్కరణ చేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగించి, తెలంగాణా అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించి, విత్తనోత్పత్తిని ప్రోత్సహించే పీజెటి ఏయు, క్వాలిటీ సీడ్ ఎట్ ఎవ్రి విలేజ్ కార్యక్రమాన్ని ప్రారంభించి జిల్లాలోని వివిధ మండలాల చెందిన 12 మంది రైతులకు విత్తనాలను అందజేసిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, కమిషనర్ ఆఫ్ పోలీస్ డా. అనురాధ, జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డీఓలు, జిల్లా అధికారులు, సిబ్బంది, జిల్లా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓకే మంత్రి పదవి ఎప్పుడు?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణలో అధికార పార్టీ కాంగ్రెస్ లో మంత్రి పదవులను ఆశిస్తున్న వారి సంఖ్య అంతకంతకూ పెరిగిపోతోంది. మంత్రివర్గ విస్తరణ అదుగో, ఇదుగో అంటూ అధిష్ఠానం కాలయాపన చేస్తున్న కొద్దీ కొత్తగా ఆశావహులు చేరిపోతున్నారు. ఫలితంగా మంత్రి పదవుల కోసం పోటీ ఓ రేంజిలో పెరిగిపోతోంది. ఈ పోటీ, నేతల మధ్య మాటల తూటాలు, ఇవేవీ పట్టని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ మాత్రం తన పని తాను చేసుకుని పోతున్నారు. ఆయా నేతలను పిలిచి వేర్వేరుగా భేటీ అవుతున్నారు. అందులో బాగంగా సెలవు దినం ఆదివారం ఇటీవలే ఎమ్మెల్సీలుగా ఎన్నికైన సినీ నటి విజయశాంతి, పార్టీ సీనియర్ నేత అద్దంకి దయాకర్ లు మీనాక్షితో భేటీ అయ్యారు. మీనాక్షితో విజయశాంతి భేటీ సుమారుగా 15 నిమిషాల పాటు సాగింది. ఈ భేటీలో బీసీ కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని విజయశాంతి డిమాండ్ చేసినట్టు సమాచారం. అంతే కాకుండా పార్టీకి వెన్ను దన్నుగా నిలిచిన తనకు మంత్రి పదవికి అన్ని రకాలుగా అర్హతలు ఉన్నాయని ఆమె చెప్పుకొచ్చారు. తెలంగాణ ఉద్యమంలో తన పాత్ర, ఏ పార్టీలో ఉన్నా కూడా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా సాధించడమే లక్ష్యంగా సాగానని తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఇచ్చిన కాంగ్రెస్ కు వెన్నుదన్నుగా నిలిచానని కూడా ఆమె వివరించారట. రాజకీయాల్లో తన సీనియారిటీ, వైరి వర్గాలను తాను ఎదురు కొంటున్న ఉన్నాదు తీరులనూ రాములమ్మ ఆమెకు వివరించినట్లు సమాచారం. విజయశాంతి చెప్పినవన్నీ నోట్ చేసుకున్న మీనాక్షి చూద్దాం అంటూ ఆమెకు చెప్పి పంపారట.

ఇదిలా ఉంటే పార్టీని ఆది నుంచి అంటి పెట్టుకుని ఉన్న వారిలో తాను ఒకడినని అద్దంకి దయాకర్ తనను తాను మీనాక్షి ముందు ప్రొజెక్ట్ చేసుకునే యత్నం చేశారట. ఏళ్లుగా ఎలాంటి పదవులు దక్కకున్నా పార్టీనే నమ్ముకుని ఉన్నానని, ఇప్పటికి గానీ తనకు ఎమ్మెల్సీ పదవి దక్కిందని ఆయన చెప్పారట ఇలాంటి కీలక సమయంలో తనలాంటి పార్టీ విధేయ్యులకు మరిన్ని అవకాశాలు కల్పిస్తే ప్రజల్లో పార్టీకి మంచి మైలేజీ పెరుగుతుందని తెలిపారట.




# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

**మంత్రి పొన్నం ప్రభాకర్.. జిల్లా కలెక్టర్ మను చౌదరి.. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ కలసి రంగదాంపల్లి అమరవీరుల స్థూపం వద్ద నివాళు లర్పించి ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి క్రికెట్ గ్రౌండ్లో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది**

పోలీస్ అధికారులు సిబ్బందికి మరియు జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర 12 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినవోత్సవం జరుపుకోవడం రాష్ట్రానికే గర్వకారణమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత తెలంగాణ సాధించుకున్నాం. సాధించుకున్న రాష్ట్రాన్ని రాష్ట్ర అభివృద్ధి గురించి కృషి చేస్తూ అభివృద్ధి పదంలో నడుస్తుంది. తెలంగాణ ఉద్యమంలో ఎందరో అమరుల త్యాగధనుల ఫలితం ఈ ఆవిర్భవ దినోత్సవం వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలి, వారి త్యాగ ఫలం ద్వారా మనం ఎంత స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపినారు. లా అండ్ ఆర్డర్ దృశ్య సిద్దిపేట జిల్లాలో ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారని తెలిపారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన చట్టం ప్రకారం నీతి నిజాయితీతో పారదర్శకతతో ధనిక పేద తేడా లేకుండా ప్రజలందరినీ సమానంగా చూసి పనిచేసి ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతులు సాధించినప్పుడే ఈ మానవ జన్మకు సార్థకత ఉంటుందని అధికారులకు సిబ్బందికి సూచించారు.

జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఏఓ యాదమ్మ, ఇన్స్పెక్టర్లు శ్రీధర్ గౌడ్, రామకృష్ణ, సూపరిండెంట్ అలీషా నిమ్మల, మరియు కమిషనర్ కమిషనర్ కార్యాలయ సిబ్బంది తదితరులు

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ జెండా ఆవిష్కరించారు

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హెూదాలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరేట్లో జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ఏవో సుధాకర్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఖాళీ చరణ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో ఆవరణలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా మునిసిపల్, మెప్మా సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ సువార్త, అసిస్టెంట్ కమిషనర్ వేణు, మెప్మా పీడీ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# అమర వీరుల స్థూపం వద్ద మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నివాళులు అర్పించారు



**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

శుభకార్యం తలపెట్టేటప్పుడు దేవుడిని తెలంగాణ రాష్ట్రం సంబురాలప్పుడూ అమరుల త్యాగాలను స్మరించుకోవడం మన ధర్మం. అది వారి త్యాగానికి మనం ఇచ్చే గొప్ప గౌరవం.

జై తెలంగాణ ఇది నినాదం కాదు యావత్తు తెలంగాణ ప్రజల శ్వాస అంతేకాదు అస్తిత్వం, ఆరాటం, పోరాటం, ఆత్మగౌరవం, చైతన్యం, భావోద్వేగం కూడా

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసువులు బాసిన త్యాగధనులకు వేల వేల వందనాలు అరవై ఏండ్ల తెలంగాణ అస్తిత్వ ఉద్యమాల్లో వారి పోరాటం, అమరం. అజరామరం వారి త్యాగం వారి త్యాగ స్ఫూర్తి నిరూపమానం.

జీవితాన్ని త్యాగం చేయడమంటే మాటలు కాదు. అయినా ఏండ్ల తెలంగాణ కలను నిజం చేయడం కోసం వారు తమ తృణప్రాయంగా త్యజించారు.

నావల్ల నైనా తెలంగాణ రాష్ట్రం రావాలి, విద్యార్థి శ్రీకాంతాచారి, పోలీసు కానిస్టేబుల్ కిష్టయ్య, సిరిపురం యాదయ్య, వేణుగోపాల్, యాదిరెడ్డిలాంటి వందలమంది ప్రాణాలర్పించారు.

తెలంగాణ ఉద్యమంలో బలిదానాలు చేసుకుంది కేవలం 459 మందే అని కేసీఆర్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. కానీ, ఉవ్వెత్తున ఎగిసిపడ్డ ఉద్యమంలో 1200 మంది ఉద్యమకారులు ప్రాణాలు అర్పించారని ఉద్యమకారులు చెబుతున్నారు.

అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం విలువైన ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను ఉజ్వలంగా స్మరించుకోవాలి. బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది.

# నాటు సారా స్థానాలపై దాడులు భారీగా ధ్వంసం

**కర్నూల్ ఉదయం.**

ఈరోజు నవోదయం కార్యక్రమంలో భాగంగా నాటుసార స్థావరాలు పై దాడులు నిర్వహించడం జరిగింది బంగారు పేటలో నాటు సారా తయారీకి ఉపయోగించు బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగింది. సుమారు 11 వందల లీటర్ల బెల్లం ఊట మరియు 110 లీటర్ల నాటుసారా ను ధ్వంసం చేయడమైనది. తదుపరి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది వారి వద్ద నుంచి సుమారు 60 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడం జరిగింది . వారి వివరములు చాకలి రాధా నీలి షికారి రుక్మిణి నీలి షికారి సుగుణ లను అరెస్టు చేసి రిమాండ్కు పంపించడమైనది. అనంతరం గుడుంబాయి తండా మరియు గుమితం తండాలలో నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించి సుమారు 1100 లీ. నాటు సారాకు ఉపయోగించే బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగింది. మొత్తం 2200 లీటర్ల నాటసారా కు ఉపయోగపడు బెల్లం ఊట మరియు 110 లీటర్ల నాటు సారా ను ధ్వంసం చేయడం జరిగినది ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్ ఎస్సైలు మధుసూదన్ ఇంద్రకిరణ్ తేజ మరియు సిబ్బంది ఈరన్న రాజు మధు సిబ్బంది పాల్గొన్నారు

# విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిబిరం - 300 మందికి కంటి పరీక్షలు

**ఉదయం న్యూస్ వనపర్తి.**



బి.ఆర్.ఎస్ సోషల్ మీడియాకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలువనపర్తి జిల్లా కేంద్రం లో 20 వ వార్డు గాంధీనగర్ లో జూన్ 2, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా..వనపర్తి %దీ=ా% సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావుపల్లె సునీల్ వాల్మీకి.
%దీ=ా% సోషల్ మీడియా ఆధ్వర్యంలో...లి ఏర్పటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం.20వార్డ్ అభయ ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర బి.ఆర్.ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సునీల్ వాల్మీకి ఆధ్వర్యములో శ్రీ సాయి నేత్రాలయ కంటి ఆసుపత్రి నిర్వహించిన వైద్య శిబిరంలో ప్రజలు, వృద్ధులు పాల్గొని పరీక్షలు నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా %దీ=ా% పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, రమేష్ గౌడ్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం స్ఫూర్తిగా కంటి వైద్య శిబిరం వినియోగించుకున్న ప్రజలకు అభినందనలు తెలిపారు, పేద ప్రజలను దృష్టి లో పెట్టుకొని ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో %దీ=ా% పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, తాజా మాజి కౌన్సిలర్స్,ఉంగుళం తిరుమల్, కంచ రవి, వసంత, రహీం, గులాం ఖాదర్, ఎర్రశ్రీను, ఇమ్రాన్ బిన్ అలీ, వార్డు అధ్యక్షులు కాలూరి రవి,
యూత్ అధ్యక్షులు సూర్యావంశం గిరి, %దీ=ాఎ% జిల్లా కోఆర్డినేటర్ హేమంత్ ముదిరాజ్, సునీల్ వాల్మీకి, మండల యూత్ అధ్యక్షులు చిట్యాల రాము, దేగ మహేశ్వర్ రెడ్డి.వెంకటేష్, అలీం, సయ్యద్ జావీద్, అఫ్రోజ్, నల్లబోతుల నరసింహ, క్రాంతికుమార్, నంస శంకర్ బుచ్చి బాబు, అరుణ్ వాల్మీకి, ప్రణీత్ వాల్మీకి, జాషువా, భాను యాదవ్, శ్రవణ్ కుమార్, ఉదయ్, కురుమూర్తి.అన్నపూర్ణ, యస్ రాధా అలివేలు, శామీమ్, చిట్టెమ్మ, అంజనమ్మ, బాలమ్మ, మణెమ్మ, గిరమ్మ, శంకరమ్మ, వెంకటమ్మ, గోకం శివ, బెక్కరి రాము మరియు ముఖ్యులు పాల్గొన్నారు.

# చిన్నకోతిలి దగ్గర పైప్ లైన్ ను వెంటనే మూయించాలి వైయస్ఆర్ పార్టీ గడ్డం నారాయణ రెడ్డి

**నందవరం (ఉదయం న్యూస్)**

మండల పరిధిలోని గ్రామంలో నాగలదిన్నె రైతులను కాపాడాలి, ఐడియాస్ అధికారులు వెంటనే స్పందించి వారిపై కేసులు పెట్టాలి, నాగలదిన్నె ఐ డి సి స్కీమును చిన్న కొత్తిలి దగ్గర కొంతమంది నాగలదిన్నె స్కీం పైపును పగలగొట్టి ఐదు ఇంచుల పైప్ లైన్ వేసుకొని 30 ఎకరాలకు నీరు వచ్చేటట్లు ఏర్పాటు చేసుకోవడం జరిగింది, దీనిపై డబ్బులు వసూలు చేసుకోవడం నీ చాతి నీచం, వారు ఎమ్మెల్యే మేము ఎంత చెప్పితే అంతా అని చెప్పియున్నారని అలాగైతే ఎమ్మెల్యే ని అడిగి ఒక 1000, 1500 ఎకరాలకు కొత్త స్కీం తెచ్చుకోండి అది ప్రజల అర్పిస్తారు, నాగలదిన్ని రైతుల కడుపు కొట్టి మీరు నీరు వాడుకోవడం ఎంతవరకు సముచితం ఐ డి



ఎస్ అధికారులు మాకు తెలియదు అని చెప్పడం ఎంతవరకు సమంజసం, వారు వెంటనే పైప్ లైన్ ను మూయించి నాగలిదిన్నె రైతులను కాపాడవలసిందిగా కోరుచున్నాము.నాగలదిన్నె ఐడియాస్ రైతులు స్పందించకపోతే ఎల్ ఎల్ సి కాల్వకు పట్టిన గతే పడుతుంది.దయచేసి రైతులు స్పందించి మేల్కోండి.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు 5 లక్షల బీమా చెక్కుల అందజేత కార్యక్రమం....



ఈ రోజు అనగా 02-06-2025 తారీకు న ఉమ్మడి కర్నూలు జిల్లాలోని నందికొట్కూరు నియోజకవర్గం లో గల మిడుతూరు మండలంలోని అలగనూరు గ్రామానికి చెందిన తప్పెట శివశంకర్ గారు ప్రమాదవశాత్తు మరణించగా జనసేన పార్టీలో అతనికి క్రియాశీలక సభ్యత్వం ఉన్నందున నందికొట్కూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ బాధ్యులు నల్లమల రవికుమార్ ఆ యొక్క విషయాన్ని పార్టీకి తెలియజేసి ఆ కుటుంబానికి భరోసాగా పార్టీ తరపున 5 లక్షల రూపాయల చెక్కు తప్పేట శివశంకర్ గారి సతీమణి అయినటువంటి నాగదేవి గారికి జనసేన పార్టీ ఎమ్మెల్సీ శ్రీ కొణిదెల నాగేంద్ర బాబు గారి మరియు శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్ గారి ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా ఇప్పించడం జరిగింది.
ఈ యొక్క కార్యక్రమంలో చెరుకుచెర్ల గ్రామానికి చెందినటువంటి పానుగంటి ప్రతాప్ కృషి కూడా ఉంది. ఆ యొక్క కుటుంబ వివరాలు సేకరించి పార్టీకి మరియు నల్లమల రవికుమార్ గారికి అందించి అతని బాధ్యతగా సహకరించడం జరిగింది.
ఈ యొక్క సందర్భంగా సమన్వయ బాధ్యులు నల్లమల రవికుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ద్వారా కుటుంబ పెద్ద లేకపోతే ఆ కుటుంబం ఇబ్బందుల బారిన పడకుండా ఉండటానికి పార్టీ వినూత్నంగా ఆలోచించి ఈ యొక్క 5 లక్షల రూపాయల బీమా ఆ కుటుంబానికి చెందే లాగున ఆలోచించడం,అమలు చేయడం చాలా ఆనందకరమన్నారు. అలాగే పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా ఈ బీమా డబ్బులు క్రియాశీలక సభ్యులకు అందజేయడం జనసేన పార్టీ ప్రత్యేకత అని తెలియజేశారు.

# ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన టిడిపి బృందం

**వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన టిడిపి బృందం**

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూన్ 2 :**



పిడుగురాళ్ల పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందుగల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సోమవారం పట్టణ టిడిపి బృందం సందర్శించింది. డ్యూటీ డాక్టర్ రమాదేవి ని కలిసి ఓ.పి ల గురించి, పేషంట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వపరమైన కొన్ని సూచనలును టిడిపి బృందం ఆసుపత్రి సిబ్బందికి తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న పేషంట్లతో మాట్లాడి ఆసుపత్రిలో ట్రీట్మెంట్ ఎలా ఉంది అంటూ పేషంట్ల నుండి సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం సిబ్బంది పేషెంట్లకు ఇస్తున్న సేవలు పట్ల టిడిపి బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను, మున్సిపల్ వైస్ చైర్మన్ ఉన్నం ఆంజనేయులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ తురకా వీరస్వామి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ ఆలీ, జనసేన మండల కన్వీనర్ కామిశెట్టి రమేష్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ, కొల్లి తిరుపతి, జెమిని, అంజి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎదిగిన నేత

**మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**ఇప్పుడు కడప జిల్లా కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్**

**మానవత్వానికి మరో పేరు సూర్యనారాయణ రెడ్డి**

**అందరికీ కావలసిన నేత మంచూరి**

**కింగ్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి**

**మంచూరి గురించి సీనియర్ జర్నలిస్ట్ కే పి ఎం భాస్కర్**

**ప్రత్యేక కథనం**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

సాధారణ రైతు కుటుంబంలో జన్మించినప్పటికీ సామాజిక సేవ రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్నటువంటి నేతలకు తప్పనిసరిగా పార్టీ అధినేతల గుర్తింపు ఉంటుందని తద్వారా సముచిత పదవులు దక్కుతాయని ఎన్నో సందర్భాలలో రాజకీయ రంగంలో నిరూపితమైంది బద్వేలు నియోజకవర్గం మండలంలోని వేములూరు గ్రామానికి చెందిన సూర్యనారాయణ రెడ్డి సామాజికంగా ఆర్థికంగా అంచెలంచలు ఎదుగుతూ కూటమి ప్రభుత్వ ఆశీర్వాదంతో ప్రధానంగా పార్టీ అధినేత చంద్రబాబునాయుడు నియోజవర్గ ఇంచార్జ్ విజయమ్మ సమన్వయకర్త రితేష్ రెడ్డి ల సహాయ సహకారాలతో జిల్లాస్థాయి నామినేటెడ్ పదవిని కైవసం చేసుకొని తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు.రైల్వే క్లాస్ 1 కాంట్రాక్టర్ గా పలు రాష్ట్రాలలో పనులు చేస్తూ నియోజకవర్గానికి చెందిన ఎంతోమందికి ఉపాధి అవకాశాలను కల్పించారు. సమకాలికంగా తన సొంతం మండలమైన అట్లూరు పరిసర గ్రామాలలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న మంచూరు సూర్యనారాయణరెడ్డి బద్వేలు పట్టణంలో తనకున్న బంధువర్గం ద్వారా మంచి పట్టును నిలుపుకున్నారు వృత్తి రీత్యా కాంట్రాక్టర్ అయినప్పటికీ సామాజిక సేవలో స్థానిక నాయకులకు ఎవ్వరికీ తీసుకోకుండా తన సొంత డబ్బు వెచ్చించి పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించిన సూర్యనారాయణరెడ్డి కి రాజకీయపరంగా సముచిత స్థానం దక్కాలని నియోజకవర్గంలోని ఏడు మండలాల ప్రజలు కోరుకున్నారు అనడంలో అతిశయోక్తి లేదు. ప్రధానంగా కరోనా సమయంలో ఆయన అందించిన సేవలను స్థానికులు మరచిపోలేరు దివంగత మంత్రి బిజి వేముల వీరారెడ్డికి అనుచరుడిగా ఉంటూ వీరారెడ్డి కుమార్తె విజయమ్మకు ఆమె కుమారుడు రితీష్ రెడ్డికి సహచరుడిగా మారారు విద్య అభివృద్ధి కోసం పలు పాఠశాలలకు విరాళాలు అందివ్వడం బలహీన వర్గాల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించడం సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వివాహాల సందర్భంగా ఆర్థిక సహకారాన్ని అందించడం స్థానికంగా అనారోగ్య పరిస్థితులు తలెత్తినప్పుడు వైద్య ఖర్చులకు ఆ వంతు సహకారాన్ని అందించి స్థానికుల మన్ననలను పొందారు. ఆర్థికంగా తాను ఎంత ఎత్తుకు ఎదిగిన సొంత నియోజకవర్గాన్ని గుర్తుంచుకొని వారి కష్టాలలో ఉన్నానని సేవలు అందించిన సూర్యనారాయణరెడ్డి కి ప్రస్తుతం లభించిన పిసిసి బ్యాంక్ జిల్లా చైర్మన్ పదవి ఆయన సేవలకు మంచి గుర్తింపు లభించినట్లు అయింది. సాధారణ మధ్యతరగతి కుటుంబాల నుండి రాజకీయరంగంలో తమకంటూ గుర్తింపు తెచ్చుకున్న జిల్లా నాయకులలో సూర్యనారాయణరెడ్డి కూడా ఒకరు ప్రజల ప్రతిపాదనతో స్థానిక పార్టీ పెద్దల ప్రోత్సాహంతో అధిష్టానం వద్ద గుర్తింపు పొంది జిల్లాస్థాయి నామినేటెడ్ పదవిని కైవసం చేసుకోవడం అభినందించదగ్గ విషయం అట్లూరు మండలానికే కాకుండా నియోజకవర్గంలోని పలు మండలాల ప్రజలతో సంబంధ బాంధవ్యాలు కలిగి రాజకీయంగా తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ సూర్యనారాయణరెడ్డిని సీనియర్ జర్నలిస్ట్ కెపిఎం భాస్కర్ సంప్రదించగా సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు జిల్లా సహకార ఛైర్మన్ గా పదవి లభించడం ప్రజా ఆశీర్వాదంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు.ప్రధానంగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నియోజవర్గ ఇన్చార్జి విజయమ్మ సమన్వయకర్త రితీష్ రెడ్డిల సహకారంతోపాటు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.గత మూడు దశాబ్దాలుగా తనకు వారు అందించిన ప్రోత్సాహం మరువరానిదని తెలిపారు జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ గా రైతులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తనకు లభించిన పదవిని సద్వినియోగం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని సూర్యనారాయణ రెడ్డి తెలిపారు



# సచివాలయ భవన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోండి: ఎమ్మెల్యే కోట్ల

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**





బేతంచర్ల పట్టణంలోని రెండవ సచివాలయాన్ని డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి సోమవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫ్లోరింగ్ కుంగిపోయి ఉండడం గమనించిన ఆయన సచివాలయ భవన గుత్తేదారుడు ఎవరని ఆరా తీశారు. పనుల నాణ్యత పై అసంతృప్తి వ్యక్తం చేశారు. గుత్తేదారుడుపై వెంటనే చర్యలు తీసుకోవాలని నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ ను ఆదేశించారు. అదేవిధంగా సచివాలయానికి వచ్చే ప్రజలకు వారి సమస్యలకు స్పందించి వారి సమస్యలపై త్వరితగతిన స్పందించి పనులు చేయాలని సూచించారు.

## పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



బేతంచర్ల మండల పరిధిలోని సిమెంట్ నగర్ లో ఉన్న పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ మూతపడడంతో సిమెంట్ ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాజమాన్య ఉద్దేశపూర్వకంగానే ఫ్యాక్టరీని మూసివేసిందని తిరిగి ప్రారంభించి కార్మికులకు ఉపాధి కల్పించాలని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఫ్యాక్టరీని పునః ప్రారంభించడానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.

# కేసీఆర్ కు అచ్చిరాని బీ, ఆర్ఎస్?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

తెలంగాణ మాజీ సీఎం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్కు సెంటిమెంటు చాలా ఎక్కువ ఆయన హేతువాది అని ఎక్కడా చెప్పుకోలేదు. అయితే గియితే. కమ్యూనిస్టు భావజాలం కొంత మేరకు ఉన్నా అవి ఆయన సెంటిమెంటుకు అడ్డం కూడా కాలేదు. నుదిటిన బొట్టు పెట్టినా ఎన్నికల సమయంలో యాగాలు చేసినా, ఆయన సెంటిమెంటు స్పష్టంగా కనిపిస్తుంది. ఒక్క ఎన్నికల సమయం అనేకాదు అసలు ఆది నుంచి కూడా సెంటిమెంటుకు పెద్ద పీట వేశారు.
ఏ కార్యక్రమం ప్రారంభించాలన్నా ఒకటికి రెండు సార్లు పండితులను మార్చి మార్చి ముహూర్తాలు ఫిక్స్ చేయించారన్న చర్చ కూడా గతంలో ఉంది. కాళేశ్వరం భూమి పూజకు కాకినాడ పండితులతోనే కాకుండా, ఇతర రాష్ట్రాలకు చెందిన పండితులతోనూ ముహూర్తం పెట్టించారు. ఇక, ఏదైనా పథకం ప్రారంభించాలన్నా ఆయన ముహూర్త బలానికి పెద్దపీట వేస్తారు ఇలా సెంటిమెంటుకు ప్రాధాన్యం ఇచ్చే కేసీఆర్ కు, బీ, అనే పదం కలిసి రావడం లేదా? అనే చర్చ సాగుతోంది.
తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని భారత రాష్ట్రసమితిగా మార్చిన దరిమిలా టీఆర్ఎస్ కాస్తా, బీఆర్ఎస్ అయింది. మరక మంచిదే అన్న యాడ్ ప్రకారం మార్పు మంచిదే అనుకుందాం. కానీ ఆ తర్వాత రాజకీయంగా జరిగిన జరుగుతున్న పరిణామాలను గమనిస్తే, టీ, కాస్తా బీ,గా మారిన తర్వాత కేసీఆర్ గ్రాఫ్ పడిపోతూ వచ్చింది. ఇది వాస్తవం. 2001లో టీఆర్ఎస్ ఏర్పాటు చేశాక, కేసీఆర్ గ్రాఫ్ అమాంతం పెరిగింది. ఆయనను అనతి కాలంలోనే ముఖ్యమంత్రి అయ్యేలా చేసింది.
ఇక, 2022, అక్టోబరులో రెండోసారి అధికారంలోకి వచ్చాక, టీఆర్ఎస్ను కాస్తా బీఆర్ఎస్ చేశాక అనతి కాలంలో జారు బండపై కుస్తీలు పట్టే పరిస్తితి ఏర్పడింది. మొత్తం వివరణ కన్నా కొన్ని కీలక పాయింట్లు చూస్తే కేసీఆర్ ఎంత వేగంగా గ్రాఫ్ను పోగొట్టుకున్నారో, తెలుస్తుంది అయితే ఇది బీఆర్ఎస్గా మార్పు జరిగిన తర్వాతే జరిగిన పరిణామం కాబట్టి.. కేసీఆర్కు బీ, అక్షరం కలిసి రాలేదన్న వాదన ఆయన వర్గంలో వినిపిస్తోంది.
బీఆర్ఎస్గా మారాక ఇలా ధమాల్!
బీఆర్ఎస్ ఏర్పడిన ఏడాది కాలంలోనే అధికారం కోల్పోయారు.
బీఆర్ఎస్తో జాతీయ రాజకీయాలు చేయాలని అనుకుని ప్రాంతీయ స్థాయికి పరిమితం అయ్యారు.



# యోగి వేమన పరిధిలో జరగబోవు బీఈడీ పరీక్షలను వాయిదా వేయాలి

**%RSF% రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్**

**కడప బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

కడప యోగి వేమన యూనివర్సిటీ పరిధిలో జరగబోవు బీఈడీ పరీక్షలను డీఎస్సీ పరీక్ష నేపథ్యంలో వాయిదా వేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల ఆరవ తేదీ నుండి డీఎస్సీ పరీక్షల నోటిఫికేషన్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని
ఈ తరుణంలో టిటిసి చేసిన విద్యార్థులు యోగి వేమన యూనివర్సిటీ పరిధిలో బీఈడీ చదువుతున్న విద్యార్థులకు 16వ తేదీ నుండి పరీక్షల షెడ్యూల్ విడుదల చేయడం వలన టిటిసి విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని తక్షణమే బీఈడీ పరీక్షలలో వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు అనేక సంవత్సరాలుగా డీఎస్సీ నోటిఫికేషన్ కోసం అభ్యర్థులు ఎంతగానో ఎదురు ఎదురు చూశారని తెలిపారు తక్కువ సమయం వచ్చిన అవకాశాన్ని వదులుకోకూడదని అభ్యర్థులు ఎంతగానో కష్టపడుతున్నారు ఈ నేపథ్యంలో యోగివేమన యూనివర్సిటీ బీఈడీ పరీక్షల షెడ్డులు విడుదల చేయడంతో టిటిసి విద్యార్థులు సతమతమవుతున్నారు తక్షణమే యూనివర్సిటీ అధికారులు బీఈడీ పరీక్షలు వాయిదా వేయాలని కోరారు

# గుడ్ న్యూస్ చెప్పిన వరుణ్ లావణ్య



మెగా ఇంట్లో మళ్లీ ఆనందం వెల్లివిరేసే సమయం ఆసన్నమైంది. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి త్వరలోనే తల్లిదండ్రులు కాబోతోన్నారు. లావణ్య త్రిపాఠి, వరుణ్ తాజాగా గుడ్ న్యూస్‌ను షేర్ చేశారు. వీరిద్దరికీ రెండేళ్ల క్రితం పెళ్లి అయిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ఎవరి ప్రాజెక్టులతో వారు బిజీగా ఉన్నారు. మరి లావణ్య ఇలా గుడ్ న్యూస్ ప్రకటించడంతో అభిమానులు సంతోషంలో మునిగి తేలుతున్నారు. మెగా ఫ్యామిలీ నుంచి కూడా విషెస్ వెల్లువెత్తుతున్నాయి.

మెగా ఫ్యామిలీలో మళ్లీ ఆనందం వెల్లువెత్తబోతోంది. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి త్వరలోనే తల్లిదండ్రులు కాబోతోన్నారు. లావణ్య త్రిపాఠి, వరుణ్ తేజ్ తాజాగా ఓ గుడ్ న్యూస్ చేశారు. ఇక తాను ప్రెగ్నెంట్ అంటూ లావణ్య త్రిపాఠి షేర్ చేసిన పోస్టుకి సెలెబ్రిటీలు స్పందిస్తున్నారు. అల్లు స్నేహా రెడ్డి, రీతా వర్మ, బెల్లంకొండ శ్రీనివాస్, రకుల్ ప్రీత్ ఇలా అందరూ కంగ్రాట్స్ చెబుతున్నారు. లావణ్య, వరుణ్ తేజ్‌లకు 2023లో వివాహం జరిగిన సంగతి తెలిసిందే.

గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఈ విషయం మీద వార్తలు వస్తూనే ఉన్నాయి. గుడ్ న్యూస్ చెప్పబోతోన్న లావణ్య త్రిపాఠి, తండ్రి కాబోతోన్న వరుణ్ తేజ్ అంటూ వార్తలు వస్తూనే ఉన్నాయి. ఇక ఇప్పుడు ఈ జంట ఇలా ఈ గుడ్ న్యూస్‌ను అధికారికంగా ప్రకటించేసింది. ఇక మెగా ఫ్యామిలీలోకి మరో బిడ్డ రాబోతోంది. నాగబాబు తాత కాబోతోన్నాడు. ఈ గుడ్ న్యూస్ మీద టాలీవుడ్ సెలెబ్రిటీలంతా రియాక్ట్ అవుతున్నారు. సమంత, సుధీర్ బాబు, సుశాంత్, డింపుల్ హయతి వంటి వారంతా కూడా రియాక్ట్ అవుతున్నారు. అంతా కంగ్రాట్స్ అని కామెంట్లు పెడుతున్నారు. ఇక మెగా ఫ్యామిలీ ఇంట్లో మళ్లీ కేరింతలు వినిపించే సమయం అతి దగ్గర్లో ఉంది. క్లీంకారతో ఆడుకునేందుకు ఓ చిట్టి తమ్ముడో, చెల్లో రాబోతోందన్న మాట.

వరుణ్ తేజ్ పెళ్లి తరువాత చేసిన సినిమా వర్కౌట్ కాలేదు. మట్కా వచ్చి దారుణంగా దెబ్బ తిన్నాడు. రూట్స్ అంటూ మాట్లాడి బన్నీ ఫ్యాన్స్ చేతిలో బుక్కయ్యాడు. వరుణ్ తేజ్ ఇప్పుడు ఓ హిట్టు కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అసలు వరుణ్ తేజ్ ఖాతాలో హిట్టు పడి చాలా కాలమే అవుతోంది. ఇక లావణ్య త్రిపాఠి అయితే ఇప్పుడు సినిమాలు చేసే పరిస్థితి లేదు. మరి ఆమె ఆల్రెడీ సతీ లీలావతి అనే ఓ మూవీని చేస్తోంది. ఆ చిత్రానికి సంబంధించిన షూటింగ్ చాలా వేగంగానే జరుగుతూ వచ్చింది. మరి ఇప్పుడు ఈ ప్రాజెక్ట్‌ను లావణ్య మధ్యలో వదిలేస్తుందా? లేదంటే ఆల్రెడీ షూటింగ్ ఫినిష్ అయిందా? అన్నది తెలియాల్సి ఉంది. మిస్టర్, ఘాజీ అంటూ వరుసగా చిత్రాలు చేసిన తరువాత వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం చివరకు ప్రేమగా మారి.. పెళ్లి వరకు దారి తీసిన సంగతి తెలిసిందే.

# తిరిగి వచ్చిన మ్యాన్ ఆఫ్ మాసెస్



ప్రశాంత్ నీల్, ఎన్టీఆర్ కాంబోలో పవర్ ఫుల్ మాస్ ఎంటర్టైనర్ రాబోతోన్న సంగతి తెలిసిందే. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో ఈ ఎన్టీఆర్, నీల్ ప్రాజెక్ట్ ఉంటుందని సమాచారం. ఇప్పటికే షూటింగ్‌ను స్టార్ట్ చేశాడు ప్రశాంత్ నీల్. రీసెంట్ గానే ఎన్టీఆర్ సెట్స్‌లోకి జాయిన్ అయిన సంగతి తెలిసిందే. ఈ మూవీకి కోసం ఎన్టీఆర్ తన లుక్ పూర్తిగా మార్చుకున్న సంగతి తెలిసిందే. పూర్తిగా బక్క చిక్కినట్టుగా స్లిమ్ లుక్‌లోకి మారిపోయాడు. ఇక ఎన్టీఆర్ ఇప్పుడు ఫస్ట్ షెడ్యూల్‌ను ఫినిష్ చేసుకున్నాడని సమాచారం. దీంతో వెంటనే హైదరాబాద్‌కు ఎన్టీఆర్ వచ్చేశాడు. ఎయిర్ పోర్టులో ఎన్టీఆర్ ఇలా కనిపించడంతో అలా కెమెరాలు క్లిక్‌మనిపించాయి.. ఆ ఫోటోలు వెంటనే నెట్టింట్లో వైరల్ కాసాగాయి. ఇక ఈ సమ్మర్‌లో ఫ్యామిలీతోనే ఎన్టీఆర్ ఉండబోతోన్నాడని టాక్.

లఎన్టీఆర్ అసలే దేవర తరువాత చాలా టైం తీసుకున్నాడు. కాస్త నిదానంగానే సినిమాల్ని మొదలు పెట్టాడు. దేవరకు మిక్స్ టాక్ వచ్చినా కూడా కలెక్షన్లలో మాత్రం అదరగొట్టేసింది. 500 కోట్ల క్లబ్బులో దేవర జాయిన్ అయిన సంగతి తెలిసిందే. ఇక దేవర మూవీ తరువాత ఎన్టీఆర్ కాస్త గ్యాప్ తీసుకున్నాడు. అంత లోపు ప్రశాంత్ నీల్ ప్రీ ప్రొడక్షన్ పనుల్ని చూసుకున్నాడు. ఆ గ్యాప్‌లోనే దేవర జపాన్ ప్రమోషన్స్‌ను ఎన్టీఆర్ చేసుకుని వచ్చాడు.దేవర ప్రమోషన్స్‌లో బయటకు రాని ఎన్టీఆర్.. మ్యాడ్ 2, అర్జున్ సన్ ఆఫ్ వైజయంతీ కోసం బయటకు వచ్చాడు. ఇక మ్యాడ్ 2 ఈవెంట్లో ఎన్టీఆర్ మాట్లాడిన మాటలు, ఇచ్చిన స్పీచులు ఎంతగానో వైరల్ అయ్యాయి. అప్పటి వరకు దేవర 2 మీద చాలా మందికి అనుమానాలు ఉండేవి. దేవర 2 కచ్చితంగా వస్తుందని ఎన్టీఆర్ బల్లగుద్ది మరీ చెప్పాడు. అయితే ఇప్పుడు మాత్రం వార్ 2, ప్రశాంత్ నీల్ ప్రాజెక్టుల్ని ఫినిష్ చేయాల్సి ఉందని అన్నాడు.

ఎన్టీఆర్, నీల్ ప్రాజెక్ట్ తరువాత నెల్సన్‌తో ప్రాజెక్ట్ ఉంటుందని తెలుస్తోంది. ఇవన్నీ పూర్తి అయిన తరువాతే కొరటాల శివతో దేవర 2 మూవీని ఎన్టీఆర్ చేస్తాడు. ఇక ఈ ప్రశాంత్ నీల్, ఎన్టీఆర్ చిత్రానికి సంబంధించిన ఇతర క్యాస్టింగ్ వివరాలు అయితే బయటకు రావడం లేదు. హీరోయిన్, విలన్, ఇతర తారాగణం వంటి వాటిపై చిత్రయూనిట్ ఇంత వరకు అధికారికంగా ప్రకటనలు చేయడం లేదు. రవి బస్రూర్ మాత్రం ఇప్పటికే ఈ ఎన్టీఆర్, నీల్ ప్రాజెక్ట్ గురించి హైప్ ఎక్కించేశాడు. ఈ చిత్రానికి డ్రాగన్ అనే టైటిల్ పరిశీలనలో ఉందని అందరికీ తెలిసిందే. మరి ఆ విషయాన్ని కూడా టీం ఇంకా కన్ఫామ్ చేయడం లేదు. చూస్తుంటే తారక్ బర్త్ డే (మే 20) సందర్భంగా చాలానే సర్ ప్రైజ్‌లు ఉండేలా కనిపిస్తోంది. వార్ 2, నీల్ ప్రాజెక్ట్ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్లు వస్తాయేమో చూడాలి.

# సీన్‌లోకి సాయి కుమార్.. నిజమేనంటూ కృష్ణవంశీ క్లారిటీ





క్రియేటివ్ డైరెక్టర్‌గా పేరొందిన కృష్ణవంశీ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. గులాబీ, నిన్నే పెళ్లాడతా, మురారి, ఖడ్గం, అంతఃపురం, చందమామ, శ్రీఆంజనేయం, రాఖీ, సింధూరం వంటి సినిమాలు ఆయనలోని క్రియేటివీకి నిదర్శనంగా నిలుస్తాయి. ముఖ్యంగా 1998లో వచ్చిన 'అంతఃపురం' సినిమా కృష్ణవంశీ క్రేజ్‌ని పదింతలు చేసింది. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ సినిమా సృష్టించిన రికార్డులు అన్నీఇన్నీ కావు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ పతాకంపై పి. కిరణ్ నిర్మించిన ఈ సినిమాని 2003 లో షారుఖ్ ఖాన్, కరిష్మా కపూర్ ముఖ్య పాత్రల్లో శక్తి: ది పవర్ అనే పేరుతో హిందీలో రీమేక్ ఛేశారు. ప్రకాశ్‌రాజ్, సాయికుమార్, సౌందర్య, జగపతిబాబులకు ఈ మూవీ ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చింది. ఇళయరాజా అందించిన సంగీతం మూవీని మరోస్థాయికి తీసుకెళ్లింది.

తాజాగా ఈ సినిమా క్లిప్పింగ్‌ని ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసిన 'బాలు సామాన్యుడు' అనే ఓ నెటిజన్.. 'అంత:పురం' విశేషాలను పంచుకున్నాడు. అది ఆయన మాటల్లోనే ' అంత:పురం' ఈ సినిమాని డిజిటల్ మిక్సింగ్ చేసి మరలా రిలిజ్ చేయండయ్యా.. మహా ప్రభు.. కొన్నిసార్లు సినిమా ప్రేమికుడైన నాలాంటి వాళ్ల కోపం కట్టలు తెంచుకోని అంటే గింటే వాళ్లనీ వీళ్లనీ కాదు..

మా క్రిష్ణ వంశీ గారినే అనాలి.. ఈ మనిషి తిన్నగా ఉండకుండా.. అమ్మ, నాన్న, అక్క, చెల్లి, తమ్ముడు, బాబాయ్, పిన్ని, బావ, బామ్మర్ది, వదిన, మరదలు ఇలా ఉమ్మడి కుటుంబాలలో ఉండే అన్ని రకాల హ్యూమన్ ఏమోషన్స్‌ని 90ల్లో పుట్టిన నా లాంటి వాళ్ల మెదళ్ళలోకి చొప్పించేసారు. దాంతో ఈ కమర్షియల్ ఫోన్ పే, గులాబ్ జామ్ పే లాంటి పూర్ హ్యూమన్ ఏమోషన్స్ జమానాలో ఇమడలేక, స్వతహాగా వచ్చిన ఏమోషన్స్ కి దూరం కాలేక నరకం చూస్తున్నాం.. ఏమోషనల్ అయిన ప్రతిసారి మిమ్మల్నే తిట్టుకుంటా వంశీ గారు...

మీకో విషయం తెలుసా.. ఈ సినిమాలో సాయికుమార్ గారి పాత్రకి మొదట రోజా ఫేమ్ అరవింద్ స్వామి గారిని సంప్రదిస్తే నో చెప్పారట.. అది నిజమేనా?.. పాకం గారి తేనెలో పడ్డట్లు అద్భుతమైన క్యారక్టర్ మా సాయికుమార్ గారిని వరించింది అనేది ఎంత వరకూ వాస్తవం..? ఈ ప్రశ్నలకు మీరే జవాబు చెప్పాలి' అంటూ కృష్ణవంశీని ట్యాగ్ చేసి అడిగాడు. దానికి స్పందించిన కృష్ణవంశీ 'కరెక్ట్ అండీ' అంటూ దండం పెడుతున్నట్లు సింబల్ యాడ్ చేస్తూ రిప్లయ్ ఇచ్చారు. దీన్ని బట్టి అరవింద స్వామి మంచి రోల్‌ని మిస్ చేసుకున్నాడనే చెప్పాలి. 'అంత:పురం' సినిమాలో ఓ విశేషం ఉంటుంది. ఇందులో సాయికుమార్, సౌందర్య మధ్య సముద్రంలో ఓ రొమాంటిక్ సాంగ్ ఉంటుంది. 'అసలేం గుర్తుకురాదు నా కన్నుల ముందు నువ్వు ఉండగా.. అంటూ సింగర్ చిత్ర ఆలపించిన ఎవర్‌గ్రీన్ సాంగ్‌లో సౌందర్య చీర రంగులు మారుతూ ఉంటుంది. అప్పట్లో ఆ సాంగ్ ప్రేక్షకులకు భలేగా అనిపించింది. ఈ విషయాన్ని ఇటీవల ఓ నెటిజన్ కృష్ణవంశీని అడిగారు. 'ఈ చీర రంగులు మార్చే కాన్సెప్ట్ భలేగా చాలా కొత్తగా ఉంది. ఈ ఐడియా మీకు ఎలా వచ్చింది సార్?' అని నెటిజన్ అడగ్గా... ఇందుకు ఆయన స్పందిస్తూ.. అది తమ క్రియేటివిటీ కాదని, మూవీ రిలీజ్ తర్వాత జెమిని టీవీ ఎడిటర్ దాన్ని అలా ఎడిట్ చేశాడని చెప్పారు.

# 'రెట్రో' చూసి అభినందించిన రజినీ..



సూర్య రెట్రో మూవీతో బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అయితే రాబట్టుకోలేకపోయాడు. అటు తమిళం లోనూ ప్రభావం చూపించడం లేదు. తెలుగులో అయితే మరీ దారుణంగా పరిస్థితి ఉంది. హిట్ 3 హవాలో రెట్రో కొట్టుకుపోయింది. ఇక తమిళంలో అయినా స్టడీగా వసూళ్లను సాధిస్తుందని అనుకుంటే.. చెప్పుకునే స్థాయిలో కూడా రావడం లేదనిపిస్తోంది. సూర్య రెట్రోకి తమిళంలో డే వన్ 17 కోట్లకు వచ్చాయని అన్నారు. మొత్తంగా చూసుకుంటే 45 కోట్ల ఓపెనింగ్స్ వచ్చాయని ప్రకటించారు. కానీ ఇంత వరకు మళ్లీ కలెక్షన్లకు సంబంధించిన అప్డేట్ ఇవ్వలేదు.

రెట్రో మూవీని అంతా డిజాస్టర్ అని చెప్పేస్తున్నారు. ఆల్రెడీ సోషల్ మీడియాలో అయితే రెట్రో ఓ డిజాస్టర్ అనే ట్రెండ్ నడిచేసింది. కార్తిక్ సుబ్బరాజ్‌కు ఇక అవకాశాలు ఇచ్చి కూడా వృథానే అని అంటున్నారు. ఎన్ని సార్లు ఛాన్స్ ఇచ్చినా కూడా తనని తాను ప్రూవ్ చేసుకోలేకపోతోన్నాడని, కమర్షియల్‌గా సక్సెస్ కాలేకపోతోన్నాడని చెబుతున్నారు. ఇక సూర్య అయితే తన పడిన కష్టానికి ఈ మధ్య సరైన ఫలితం రావడం లేదు.

ఓటీటీలో మాత్రం సూర్యకు కరోనా టైంలో మంచి క్రేజ్ ఏర్పడింది. జై భీం, ఆకాశం నీ హద్దురా అంటూ అందరినీ ఆకట్టుకున్నాడు. ఆ తరువాత థియేటర్లోకి తీసుకు వచ్చిన ప్రతీ చిత్రం డిజాస్టర్ అవుతూనే ఉంది. ఇప్పుడు ఈ రెట్రో సైతం బెడిసి కొట్టేసిందని చెప్పుకోవచ్చు. చివరగా కంగువా అంటూ కోలీవుడ్‌ను పెద్ద దెబ్బ కొట్టేశారు. ఆ సినిమా దారుణమైన ఫలితాన్ని మూటగట్టుకుంది. ఇక ఇప్పుడు రెట్రో అంటూ సూర్య మరోసారి అభిమానుల్ని నిరాశపర్చాడు.

# విజయ్‌కి వీరమల్లు టెన్షన్!



సరైన హిట్ లేని రౌడీ స్టార్ విజయ్ దేవరకొండకి 'కింగ్‌డమ్' మూవీ చాలా కీలకంగా మారింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి డైరెక్టర్. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ సినిమా మే 30న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే మూవీ ప్రమోషన్లు జోరందుకున్నాయి. అయితే ఇప్పుడు ఈ సినిమాని పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' సినిమా టెన్షన్ పడుతోంది. ఎందుకంటే ఆరోజే 'వీరమల్లు ' కూడా రిలీజ్ కానుందని టాక్ వినిపిస్తోంది. దీంతో 'కింగ్?డమ్' చిత్ర బృందం, విజయ్ ఫ్యాన్స్ డైలమాలో పడ్డారు. పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్లో బిగ్గెస్ట్ పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా పాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతోంది 'హరిహర వీరమల్లు'. మార్చిలోనే రిలీజ్ కావాల్సిన ఈ సినిమాని 'మే 9'న విడుదల చేయనున్నట్లు గత నెలలోనే మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దీంతో తమ 'కింగ్‌డమ్' మూవీని మే 30న తీసుకొస్తున్నట్లు నిర్మాత నాగవంశీ ప్రకటించారు. అయితే పవన్ కళ్యాణ్ షూట్ పెండింగ్ ఉండటం, వీఎఫ్ఎక్స్ పనులు పూర్తికాకపోవడంతో 'హరిహర వీరమల్లు' రిలీజ్‌పై మేకర్స్ ఎటూ తేల్చుకోలేకపోయారు. మే 9కి ఇంకా మూడు రోజులే ఉండటంతో ఈ మూవీ రిలీజ్ కష్టం అన్నది ఫిక్స్ అయిపోయింది. తాజాగా పవన్ కళ్యాణ్ తాజాగా సెట్‌లోకి అడుగుపెట్టడంతో 'వీరమల్లు' మళ్లీ ట్రెండ్‌లోకి వచ్చింది.

పవన్ కల్యాణ్ ప్రధాన పాత్రలో వస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా విడుదల తేదీని దృష్టిలో ఉంచుకుని, విజయ్ దేవరకొండ నటిస్తున్న 'కింగ్‌డమ్' చిత్రం వాయిదా పడే అవకాశం ఉందని టాలీవుడ్ వర్గాల్లో వార్తలు వస్తున్నాయి. ఈ నెల 30న విడుదల కావాల్సిన కింగ్‌డమ్.. అదే సమయానికి హరిహర వీరమల్లు రిలీజ్ అవుతుందన్న వార్తలతో బరిలోకి దిగడంపై ఆలోచనలో పడినట్లు సమాచారం. దీనిపై మేకర్స్ నుంచి కొంతకాలంగా

# వాళ్లు ఏం చెప్తే అది చేస్తా



'రాబిన్‌హుడ్' సినిమాలో ఐటెం సాంగ్‌పై చెలరేగిన వివాదంపై నటి కేతికా శర్మ ఎట్టకేలకు స్పందించింది. నటిగా విభిన్న పాత్రలు చేయాలని తన కోరికని.. అందులో భాగంగానే ఐటెం సాంగ్ చేశానని చెప్పింది. నటనలో గ్లామర్ కూడా ఓ భాగమేనని.. దాన్ని తప్పుగా చూడొద్దని చెప్పింది. కథలో అవకాశం ఉంది కాబట్టే ఐటెం సాంగ్ ఒప్పుకున్నానని... డైరెక్టర్ ఏది చెబితే అది చేయడమే తన పని అని స్పష్టం చేసింది. తాజాగా 'సింగిల్' మూవీ ప్రమోషన్లో పాల్గొన్న కేతికా శర్మ ఆ వివాదం గురించి స్పందించింది.

పూరి జగన్నాథ్ కొడుకు ఆకాష్ పూరీ 'రొమాంటిక్' చిత్రంతో వెండితెరకు పరిచయమైంది ఢిల్లీ బ్యూటీ కేతికా శర్మ. ఆ మూవీలో ఆమెకు గ్లామర్ పరంగా మంచి మార్కులే పడినా కమర్షియల్‌గా సక్సెస్ కాలేదు. ఆ తర్వాత నాగశౌర్యతో 'లక్ష్య', వైష్ణవ్ తేజ్‌తో 'రంగ రంగ వైభవంగా', సాయిధరమ్ తేజ్ పక్కన 'బ్రో' మూవీస్‌లో నటించినా ఒక్కటి కూడా హిట్ కాకపోవడంతో అన్‌లక్కీ గర్ల్‌గా మారిపోయింది. టాలీవుడ్‌లో నాలుగేళ్లుగా హిట్టు కోసం దండయాత్ర చేస్తోన్న కేతిక... ఐటెమ్ గర్ల్‌గా మారినా లక్ కలిసిరాలేదు. 'రాబిన్‌హుడ్' మూవీలో'అదిదా సర్‌ప్రైజూ' అంటూ అందచందాలతో రెచ్చిపోయినా ఆ సినిమా డిజాస్టర్ కావడంతో ఆమెను పట్టించుకున్నవారే లేరు. అయితే ఆమె వేసిన హుక్ స్టెప్పులు మాత్రం వివాదాస్పదమయ్యాయి.

ఆ సాంగ్‌లో కేతిక స్టెప్పులు అసభ్యకరంగా ఉన్నాయని డ్యాన్స్ కంపోజ్ చేసి శేఖర్ మాస్టర్, మూవీ యూనిట్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ వివాదాన్ని మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుని మేకర్స్‌కి నోటీసులు జారీచేయడంతో ఆ స్టెప్పుని తొలగించారు. ప్రస్తుతం 'సింగిల్' మూవీ ప్రమోషన్లో ఉన్న కేతికా శర్మని ఆ పాట వివాదం గురించి మీడియా ప్రశ్నించగా సమాధానం ఇచ్చింది. 'స్టెప్పుల సంగతి నాకు తెలీదు. డైరెక్టర్ చెప్పినట్లు చేయడమే నా పని. నేను డైరెక్టర్ల నటిని. షూటింగ్‌లో వాళ్లకి కంప్లీట్‌గా సరెండర్ అయిపోతా. వాళ్లు చెప్పింది చేయడం తప్ప నేను పెద్దగా ఏదీ ఆలోచించను. సినిమా నచ్చితే ప్రేక్షకులు ఎంత ఎంజాయ్ చేస్తారో.. నచ్చకపోతే అంతకంటే ఎక్కువ విమర్శిస్తారని నాకు తెలుసు. ఆ ఐటెం సాంగ్‌కి వచ్చిన మిక్స్‌డ్ రెస్పాన్స్, వివాదం గురించి నాకు కూడా అవగాహన ఉంది. నటిగా విభిన్న పాత్రలు చేయాలని నా కోరిక. ప్రత్యేక గీతాల్లో నటించడం తప్పేమీ కాదు. అది కూడా కథలో భాగమే. గ్లామర్ అనేది తప్పుగా చూడకూడదు. అది కూడా నటనలో ఒక భాగమే. ఆ స్టెప్పుపై నాకు మొదట్లో డౌట్ వచ్చింది కానీ డైరెక్టర్ చెప్పడంతో ఒప్పుకున్నాను' చెప్పుకొచ్చింది కేతికా శర్మ.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,